# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం | 03 ఆగస్టు, 2025 | పేజీలు :08


## సబ్ స్టేషన్ మంజూరుపై మంత్రి శ్రీధర్ బాబుకు నాగినేని కృతజ్ఞతలు



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం పారుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని శాత్రాజ్ పల్లి లో మూడు కోట్ల 40 లక్షల రూపాయలతో నూతన సబ్ స్టేషన్ మంజూరు చేసిన ఐటీ శాఖ మంత్రి దుదుల్ల శ్రీధర్ బాబుకి శనివారం ముత్తారం మండలంలోని పారుపల్లి, ముత్తారం, శాత్రజ్ పల్లి,మండలం వెంకట్రావుపల్లి గ్రామస్తులతో పాటు తదితర గ్రామాల రైతులతో కలిసి గ్రామ రైతులతో పెద్ద ఎత్తున మాజీ జెడ్పిటిసి నాగినేని జగన్ మోహన్ రావు ఆధ్వర్యంలో మంథనికి తరలివెళ్లి రైతుల పక్షాన మంత్రి శ్రీధర్ బాబు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నాగినేని జగన్ మోహన్ రావు మాట్లాడుతూ ఎన్నో రోజులుగా మారుమూల అటవీ ప్రాంతంలోని శాత్రాజపల్లి గ్రామస్తులు, రైతులు కరెంటుతో తీవ్ర ఇబ్బందులు పడేవారని ఇక్కడ విషయాన్ని మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లగా ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించిన మంత్రికి రుణపడి ఉంటామని జగన్ మోహన్ రావు తో పాటు రైతులు అన్నారు.

# పెంబి బ్లాక్‌కు జాతీయస్థాయిలో కాంస్య పతకం

### గవర్నర్ చేతుల మీదుగా అవార్డు స్వీకరించిన కలెక్టర అభిలాష అభినవ్



**ప్రజాపక్షం/నిర్మల్ :** నీతి అయోగ్ ప్రతిపాదిత ఆస్పిరేషన్ బ్లాకులలో కీలకంగా నిలిచినా నిర్మల్ జిల్లా పెంబి బ్లాక్‌కు కాంస్య పతకం లభించింది.శనివారం హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా ఈ అవార్డును జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్వీకరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణారావు,సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్,అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.నీతి అయోగ్ ఎంపిక చేసిన 500 ఆస్పిరేషన్ బ్లాకులలో పెండి బ్లాక్ నాల్గవ స్థానంలో నిలిచింది,ఆరోగ్య,పోషణ,వ్యవసాయం,విద్య,మౌలిక సదుపాయాలు తదితర ఆరు సూచికలలో మెరుగైన పనితీరును ప్రదర్శించినందుకే ఈ పురస్కారం లభించిందని అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ,పెండి బ్లాక్‌కు జాతీయ స్థాయిలో నాల్గవ ర్యాంకు రావడం గర్వకరణం.ఇది సమిష్టి కృషికి నిదర్శనం,ఆస్పిరేషన్ నుంచి ఇన్స్పిరేషన్‌గా మారిన పెంబి మనందరికీ ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు.సంపూర్ణత అభియాన్ లో భాగంగా గర్భిణీ స్త్రీల నమోదు,డయాబెటిస్ స్క్రీనింగ్,సప్లిమెంటరీ పోషకాహారం అందజేతలో వంద శాతం పనితీరు,భూ హెల్త్ కార్డుల జారీలో 70 శాతం,మహిళా సంఘాల రుణాల పంపిణీలో 94 శాతం పురోగతిని పెంబి బ్లాక్ సాధించిందని కలెక్టర్ వివరించారు.

## ఎరువుల దుకాణం సూచిక బోర్డులో

# విత్తనాలు ధరల తప్పకుండా రాయాలి

### కలెక్టర్ సత్యప్రసాద్

**ప్రజాపక్షం/ జగిత్యాల రూరల్ :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని మన గ్రోమోర్ ఎరువుల దుకాణంను శనివారం రోజున జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎరువుల విక్రయాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఎరువుల దుకాణం ముందు సూచిక బోర్డు తప్పనిసరి ఉంచాలని, సూచిక బోర్డుపై ఎరువులు, మందులు, విత్తనాలు ధరలను సూచిక బోర్డు పట్టికలో ధరలు తప్పకుండా రాయాలని రైతులకు సరైన ధరలకు అమ్మాలని సూచించారు. అదే విధంగా రైతులకు ఎరువులు విత్తనాలు నాణ్యతమైనవి అందించాలని కాలం చెల్లిన (ఎక్స్ పైర్) మందులను రైతులకు అమ్మరదని ఎరువులు మరియు స్ప్రే మందులు సరైన ధరలకు అమ్మాలని సంబధిత అధికారులు, గ్రోమోర్ నిర్వాహకులకు కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులతో ఒక ఎకరానికి ఎంత ఎరువులు వేస్తున్నారని రైతులను అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన మందులు ఇస్తున్నారా లేదా అడిగి తెలుసుకున్నారు. దుకాణ యజమానులకు రైతులకు నాణ్యతలేని ఎరువులు మందులు విత్తనాలు అమ్మినట్లయితే కఠిన చర్యలు తప్పవని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ హెచ్చరించారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి వి.భాస్కర్, మండల వ్యవసాయ అధికారి బి.వినీల, నాగరాజు, సంబంధిత అధికారులు, సిబ్బంది,మన గ్రోమోర్ మేనేజర్ మారుతి తదితరులు ఉన్నారు.



# రైతును రారాజును చేయడమే మోదీ లక్ష్యం



**ప్రజాపక్షం/చొప్పదండి:** ఎద్దు ఏడ్చిన వ్యవసాయం.. రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడిన చరిత్ర లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. ప్రధానమంత్రి కిసాన్ ఉత్సవ్ దివస్ కార్యక్రమంలో భాగంగా బండి సంజయ్ కరీంనగర్ జిల్లా చొప్పదండి మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ప్రధాని నరేంద్రమోదీ వారణాసి నుంచి కిసాన్ ఉత్సవ్ దివస్‌లో చేసిన ప్రసంగాన్ని బండి సంజయ్ ఆసక్తిగా తిలకించారు. అనంతరం మోదీ బటన్ నొక్కి దేశవ్యాప్తంగా 9.7 కోట్ల మంది రైతుల ఖాతాల్లో కిసాన్ సమ్మాన్ నిధి సొమ్మును జమ చేశారు. కరీంనగర్ జిల్లలో 1 లక్ష 81 వేల 305 మంది రైతుల ఖాతాల్లో 36 కోట్ల 26 లక్షల 10 వేల రూపాయల కిసాన్ సమ్మాన్ నిధి సొమ్మును జమ చేశారు. ఒక్క చొప్పదండి మండలంలోనే 4 వేల 612 మంది రైతుల అకౌంట్‌లో 92 లక్షల 24 వేల రూపాయలను జమ చేయడం గమనార్హం. అనంతరం చొప్పదండిలో అదే వేదికపై జరిగిన సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో బండి సంజయ్‌తో పాటు కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా ఉన్నతాధికారులు, బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ తదితరులు హాజరయ్యారు. ఈ సంధర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ రష్యా, ఉక్రెయిన్ యుద్ధంతో పాటు ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న యుద్ధాలు ఆర్థిక సంక్షోభాల కారణంగా ఎరువుల ధరలు రెట్టింపు అయ్యాయని, రైతులపై ఒక్క పైసా అదనపు భారం పడకూడదనే ఉద్దేశ్యంతో మోదీ ప్రభుత్వం అతి తక్కువ ధరకే ఎరువులను సరఫరా చేస్తుందన్నారు. యూపిఏ హయాంలో క్వింటాలు వడ్లకు కనీస మద్దతు ధర 1310 రూపాయలుండగా మోదీ పాలనలో నేడు 2300 రూపాయలకు పైగా ఇస్తున్నామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం మోదీ రైతును రాజును కాదు.. రారాజును చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని తెలిపారు. టెన్త్ విధ్యార్థులకు సైకిల్ల పంపిణీకి అద్బుతమైన స్పందన లభిస్తోందన్నారు. దేశవ్యాప్తంగా విస్తృత ప్రచారం జరుగుతోందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను మరింతగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. వాస్తవానికి సైకిళ్ల పంపినీ చేయడానికి నిర్మల్ పాదయాత్రలో ఎదురైన అనుభవాలే కారణమని, స్కూల్‌కు వెళ్లడానికి సైకిల్ లేక పోవడంతో చదువుకు దూరమైన విధ్యార్థి దుస్థితిని చూసిన తరువాతే సైకిళ్లను పంపిణీ చేయాలనే ఆలోచన వచ్చిందన్నారు. అంబేద్కర్ లాంటి మహనీయుడు పడిన అవమానాలు ఈ ప్రపంచంలోనే ఎవరూ పడలేదన్నారు. తినడానికి తిండిలేకపోయినా సమాజం చీదరించుకున్నా స్కూల్‌లో చదవనీయకుండా హేళన చేస్తే కసితో ఉన్నత చదువులు చదువుకుని అద్బుతమైన భారత రాజ్యాంగాన్ని అందించి మనందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. ఆయన స్పూర్తితో విధ్యార్థులందరూ బాగా చదవాలని కోరారు.

# పారమిత వరల్డ్ స్కూల్‌లో ఘనంగా హౌస్ ప్రారంభ వేడుకలు

**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** కరీంనగర్‌లోని అల్గునూర్ పారమిత వరల్డ్ స్కూల్‌లో హౌస్ ప్రారంభ వేడుకలు ఘనంగా జరిపారు. ముఖ్య అతిథిగా పారమిత పాఠశాలల చైర్మన్ ఇ.ప్రసాదరావు హాజరై వేడుకలను ప్రారంభించారు. పాఠశాల విద్యార్థులు గృహాల వారీగా పతాక ఆవిష్కరణ, క్రీడా ప్రమాణ స్వీకారం, అద్భుతమైన మార్చ్ ఫాస్ట్‌తో వేడుకలను ప్రారంభమయ్యాయి. అనంతరం హౌస్ ప్రారంభ వేడుకల్లో భాగంగా విద్యార్థులను ధ్యాన్‌చంద్, ఆర్యభట్ట, సివి రామన్, చాణక్య గృహాలుగా విభజించి గృహ ప్రారంభోత్సవ వేడుకలను ప్రారంభించి చైర్మన్ ప్రసాదరావు మాట్లాడారు. హౌస్ సిస్టమ్ ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సమూహావేతన, క్రీడా స్ఫూర్తి పెంపొందుతుందని, విద్యార్థుల శారీరక, మానసిక అభివృద్ధికి ఇది బాగా దోహదపడుతుందన్నారు. పారమిత పాఠశాలల్లో గత 30 ఏళ్లుగా ఈ విధానాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. హెడ్‌బాయ్, హెడ్‌గర్ల్, ప్రతి గృహానికి కెప్టెన్, వైస్ కెప్టెన్, అసెంబ్లీ, సిసిఎ, స్పోర్ట్స్ కెప్టెన్‌లను ఎన్నికల ద్వారా ఎన్నుకున్నారని తెలిపారు. ఈ గృహాలలోని విద్యార్థులు బృందాలుగా ఏర్పడి సాంస్కృతి అంశాలు, క్రీడా అంశాలలో పోటీ పడడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, వినయం ప్రసాద్, వినోద్ రావు, ప్రిన్సిపాల్ ఎం.శ్రీకర్, హౌస్ కన్వీనర్ కె.శ్రీనివాస్, పిఈటీలు జెట్టి శ్రీనివాస్, టి.శ్రీధర్, అశోక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# సెయింట్ జార్జ్ నినోస్ విద్యార్థుల క్షేత్ర పర్యటన

**ప్రజాపక్షం/కొత్తపల్లి:** కరీంనగర్‌లోని రేకుర్తి సెయింట్ జార్జ్ నినోస్ బ్లాక్ సిబిఎస్ఇ విద్యార్థులు శనివారం క్షేత్ర పర్యటన చేశారు. రైతులు వరి నాటుతున్న సమయంలో విద్యార్థులు వారిని చూసి వరి నాటు వేశారు. మట్టి ప్రాముఖ్యత, విలువలను ఉపాధ్యాయులు విద్యార్థులకు చెప్పారు. ఈ సంధర్భంగా చైర్మన్ డాక్టర్ పి.ఫాతిమా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువులో భాగంగా క్షేత్ర పర్యటనలు ఎంతో ఉపయోగపడతాయని, విద్యార్థులకు తొలి దశలోనే విలువలు తెలుసుకుంటారని, ప్రత్యక్ష అనుభవం పొందుతారని తెలిపారు. ఈ క్షేత్ర పర్యటనలో ఇంచార్జి సంగీత తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో మహిళ ఓపెన్ జిమ్ స్థలాల పరిశీలన

**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంట పట్టణంలోని డిగ్రీ కళాశాలలో మహిళ ఓపెన్ జిమ్ స్థలాన్ని మున్సిపల్ కమిషనర్ అయాజ్ పరిశీలించి మాట్లాడారు. పట్టణంలో మహిళల ఆరోగ్యం కోసం ప్రత్యేక జిమ్ము ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో కలెక్టర్ ఆదేశాల మేరకు డిగ్రీ కళాశాల ఆవరణలో జిమ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 15 రోజుల్లో పూర్తిస్థాయిలో జిమ్ పనులు పూర్తవుతాయని పేర్కొన్నారు. మహిళలు, డిగ్రీ కళాశాల విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రమేష్, మున్సిపల్ ఏఈ నరేష్, వికాస్ తదితరులున్నారు.

# చిరంజీవి అభిమాని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**ప్రజాపక్షం/కరీంనగర్ సిటీ:** మెగాస్టార్ చిరంజీవి అభిమాని కుటుంబానికి కాంగ్రెస్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు కొత్తపెల్లిలోని వెలిచాల ప్రజా కార్యాలయంలో రూ.20 వేల చెక్కును అందజేశారు. కమలాపూర్ మండలం శనిగరం గ్రామానికి చెందిన చెరిపెల్లి కిరణ్ కుమార్ గత 20 సంవత్సరాల నుంచి చిరంజీవి అభిమానిగా ఉంటూ అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించారు. మూడు సంవత్సరాల క్రితం కిరణ్ కుమార్ మృతి చెందాడు. ఆయనకు భార్య ఇద్దరు కూతుర్లు ఉన్నారు.
నిరుపేద కుటుంబం కావడంతో కిరణ్ కుమార్ భార్య, పిల్లలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విషయం మెగాస్టార్ చిరంజీవి దృష్టికి వచ్చింది. దీంతో చిరంజీవి సూచనల మేరకు చిరు స్నేహితుడు బస్వారాజ్ శ్రీనివాస్ భారత సహకార సేవా ఫోరం ద్వారా కిరణ్ కుమార్ పిల్లల చదువుల కోసం ప్రతి ఏటా రూ.20 వేల ఆర్థిక సాయం అందిస్తున్నారు. పిల్లలు చదువు పదవ తరగతి పూర్తయ్యే వరకు ఈ సాయం అందజేయనున్నారు. ఈ నేపథ్యంలో బస్వారాజ్ శ్రీనివాస్ ఆర్థిక సాయం కింద పంపించిన రూ.20 వేల రూపాయల చెక్కును కిరణ్ కుమార్ భార్య చెరిపెల్లి స్వప్నకు కాంగ్రెస్ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు అందజేశారు. రాబోయే రోజుల్లో కిరణ్ కుమార్ కుటుంబానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని రాజేందర్ రావు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో చిరంజీవి యువత తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వేల్పుల వెంకటేష్, కోడూరి హరికృష్ణ గౌడ్ తదితరులున్నారు.

# ఇక్కడి నిధులు ఇక్కడే వినియోగించాలి

**ప్రజాపక్షం/ కరీంనగర్:** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజల నుంచి పన్నుల రూపంలో దోపిడికి పాల్పడుతుందని కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ ఆరోపించారు. శనివారం రవీందర్ సింగ్ కరీంనగర్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎల్ఆర్ ఎస్ కు 39 వేల మంది దరఖాస్తు చేసుకోగా దీంట్లో మున్సిపల్ అధికారులు 24 వేల మందికి ఫీజు చెల్లించాలని నోటీసులు జారీ చేశారన్నారు. జిల్లా వ్యాప్తంగా 8 వేలకు పైగా ఫీజులు చెల్లిస్తే 4 వేల మందికి ప్రోసీడింగ్స్ ఇవ్వడమేంటని ప్రశ్నించారు. ఇప్పటివరకు కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఎల్ఆర్ఎస్ కు రూ. 40 కోట్ల 69 లక్షల రూపాయలు చెల్లించారని తెలిపారు. కానీ చెల్లించిన మొత్తం నిధులు కార్పోరేషన్ అకౌంట్లోకి కాకుండా రాష్ట్ర ప్రభుత్వ అకౌంట్లో కి వెళుతున్నాయని అన్నారు. ఇక్కడి ప్రజలు తమ కష్టార్జితాన్ని ఎల్ ఆర్ ఎస్ రూపంలో కోట్ల రూపాయలు కార్పోరేషన్ కు చెల్లిస్తే ఆ మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వ అకౌంట్ కు మళ్లించమేంటని ప్రశ్నించారు. ఏ జీవో ప్రకారం నిధులు మళ్లింపు చేస్తున్నారో బహిర్గతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇక్కడి ప్రజలు చెల్లించిన నిధులు ఇక్కడే అభివృద్ధి పనులకు వినియోగించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి పరిష్కృత పేరుతో ఒక్కో అప్లికేషన్ కు రూ.10 నుంచి 20 వేల వరకు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. టౌన్ ప్లానింగ్ లో కొందరు 'కలెక్షన్ కింగ్స్'గా మారారని, వర్షాకాలంలో పురాణ ఇండ్లను కూలగొడతామని నోటీసులు ఇచ్చి వారితో బేరాలు ఆడుతున్నారని, స్వయంగా జిల్లా కలెక్టర్ ఇచ్చిన నోటీసులపై సైతం అవినీతి బేరాలకు దిగుతున్నారంటూ విమర్శించారు. ఈ విలేకర్ల సమావేశంలో నాయకులు గుంజపడుగు హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**ప్రజాపక్షం/కరీంనగర్ సిటీ:** ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ డిమాండ్ చేశారు. శనివారం కరీంనగర్‌లోని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో నగర కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. స్థానిక, పాఠశాల, కళాశాల సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ నగరంలో స్థానిక సమస్యలు పరిష్కరించకపోతే పోరాటాలకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని దుయ్యబట్టారు. విద్యార్థులకు మూత్రశాలలు సరిగా లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నాణ్యత లేక అనారోగ్యానికి గురవుతున్నారని వాపోయారు. పాఠశాలలు ప్రారంభమై రెండు నెలలు కావొస్తున్నా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయలేదన్నారు. ఉపాధ్యాయులు లేకుండా విద్యార్థులకు ఏ రకంగా నాణ్యమైన విద్య అందిస్తారని ప్రశ్నించారు. పాఠశాలలను తనిఖీలు చేయడంలో ప్రభుత్వ అధికారులు విఫలమయ్యారన్నారు. కరీంనగర్‌లో 16 మండలాలు ఉన్నప్పటికీ ఒక్క మండలానికి సైతం రెగ్యులర్ ఎంఈవో లేకపోవడం సిగ్గుచేటన్నారు. నగర కార్యదర్శి, అధ్యక్షుడు ఆసంపెల్లి వినయ్ సాగర్, ఎలుకటూరి ఇసాక్, నగర ఉపాధ్యక్షులు బోగేష్, అక్షయ్, సందేశ్, రాకేష్, రఘు, కమిటీ సభ్యులు మధు, సిద్ధార్థ, ముఖేష్, నిఖిల్ తదితరులున్నారు.



# 7న సన్నాహక సమావేశానికి పెన్షన్‌దారులు తరలిరావాలి

**ప్రజాపక్షం/జమ్మికుంట:** పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఈ నెల 7న హుజురాబాద్‌లో జరిగే వికలాంగుల సన్నాహక సమావేశానికి రానున్న నేపథ్యంలో పెన్షన్‌దారులైన వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, బీడీకార్మికులు, కండరాల క్షీణత గల వారందరూ తప్పనిసరిగా పాల్గొని విజయవంతం చేయాలని ఎంఆర్‌పిఎస్ మండల ఇంచార్జి అంబాల రాజు పిలుపునిచ్చారు. జమ్మికుంట పట్టణంలో జరిగిన వికలాంగుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే గతంలో 2 వేల ఉన్న వృద్ధులు, మహిళలకు రూ.4 వేలు, వికలాంగులకు రూ.6 వేల చొప్పున పెంచుతామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. కానీ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడుస్తున్నా పెన్షన్ పెంపు ఊసెత్తడం లేదని వాపోయారు. హుజురాబాద్‌లోని సాయి రూప గార్డెన్‌లో జరిగే సన్నాహక సమావేశానికి అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. రాజేష్, ముత్యాల రంగయ్య, శనిగరపు రమేష్, మార్త కొమురయ్య, గుండ్ల నాని తదితరులున్నారు.

# ఘనంగా అరవింద్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అరవింద్ రెడ్డి జన్మదిన వేడుకలను జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి పలువురు అధికారులు, ఉద్యోగులు హాజరై అరవిద్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు కాళీచరణ్, టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు, ఉద్యోగుల జేఏసీ జిల్లా చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడారు.
అరవింద్ రెడ్డి నిబద్ధత, నాయకత్వం, ప్రజాసేవ పట్ల చూపుతున్న మక్కువ ప్రతి ఉద్యోగికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారి గడ్డం సుధాకర్, రామ్మోహన్, రాంచంద్రారెడ్డి, జోయల్ కిరణ్ కుమార్ రెడ్డి, రాజేష్, రోహిత్, భరద్వాజ్, ఒంటెల రవీందర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, వెంకటరెడ్డి, శంషుద్దీన్, రాజు, మహేందర్ రెడ్డి, వైశాలి, నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రామస్వామి, కార్యదర్శి శంకర్, తదితరులున్నారు.

# ఆయిల్ పామ్ సాగుతో రైతుకు నిరంతర ఆదాయం

**ప్రజాపక్షం/చిగురుమామిడి:** ఆయిల్ ఫామ్ తోట సాగుతో రైతులకు నిరంతర ఆదాయం సమకూరుతుందని ఉద్యానశాఖ హుజురాబాద్ డివిజన్ అధికారిని బి.మంజువాణి చెప్పారు. శనివారం చిగురుమామిడి మండలంలోని ముదిమాణిక్యం గ్రామంలో డా.పొన్నం చంద్రమతికి చెందిన రెండు ఎకరాల వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్‌ఫామ్ మొక్కలు నాటి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయిల్ ఫాం సాగు ప్రోత్సహించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రాయితీ ఇస్తుందని, మొక్కలకు రూ.11001 రూపాయలు డ్రిప్పు పరికరాలకు 100 శాతం సబ్సిడీతో చిన్న కారు, బిసి రైతులకు 90 శాతం పెద్ద రైతులకు 80 శాతం, వీటితో పాటు తోట నిర్వహణకు ఎకరానికి రూ.4200 చొప్పున నాలుగేళ్ల పాటు రాయితీ ఇస్తుందని పేర్కొన్నారు. ఆయిల్ ఫామ్ పంటలో అంతర పంటల సాగు చేసి అదనపు ఆదాయం పొందవచ్చని సూచించారు. మొదటి మూడేళ్లు కూరగాయలు, బొప్పాయి. అరటి, పత్తి, మొక్కజొన్న, పెసర్లు, కందులు, పసుపు తదితర పంటలను సాగు చేసుకోవచ్చన్నారు. ఏడవ సంవత్సరం నుంచి అంతర పంటలుగా కోకో, జాజికాయ, వక్క, పొదమిరియాలు తదితర నీటి కింద శాశ్వతంగా పెరిగే పంటలు వేసుకుని అధిక ఆదాయం పొందవచ్చని పేర్కొన్నారు. రైతులు 8977714037 నెంబర్‌ను సంప్రదించాలిందిగా సూచించారు. కార్యక్రమంలో ముది మాణిక్యం గ్రామ రైతులు , ఆయిల్‌ఫామ్ ఫీల్డ్ ఆఫీసర్ హరికృష్ణలు పాల్గొన్నారు.



# దివ్యాంగుల ఆశ్రమానికి డా.శ్రీనివాస్‌రెడ్డి రూ.25 వేల సాయం

**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంట సాయి మానసిక దివ్యాంగ విద్యార్థుల ప్రత్యేక పాఠశాలలో పట్టణ రూప కంటి ఆసుపత్రి వైద్యులు చిట్టిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి 75 వ జన్మదినం సంధర్బంగా రూ.25 వేల విలువైన మెటీరియల్ అందజేశారు. ఈ సంధర్బంగా ఆశ్రమ సిబ్బంది శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సంధర్బంగా పేరెంట్స్ కమిటీ తరపున పాఠశాల వ్యవస్థాపకుడు సూత్రపు బుచ్చి రాములు ధన్యవాదాలు తెలియజేశారు.

# అనాధ వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ

**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** కరీంనగర్ హౌసింగ్ బోర్డు కాలనీలోని వీరబ్రహ్మేంద్ర అనాధ వృద్ధుల ఆశ్రమంలో శనివారం మానేరు విద్యాసంస్థల డైరెక్టర్ కదారి సునీతరెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు, విద్యార్థులు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులకు అరటి పండ్లు, దానిమ్మ పండ్లు, డ్రాగన్ ఫ్రూట్, బ్రెడ్, బిస్కెట్‌లను అందించారు. ఎన్నో ఏళ్లుగా కరీంనగర్‌లో విద్యార్థులకు అత్యుత్తమమైన విద్యాబోధనలను అందిస్తున్న సునీతరెడ్డి నిండు నూరేళ్లు చల్లగా బతకాలని ఆశ్రమంలోని వృద్ధులు దీవించారు. కార్యక్రమంలో విద్యాసంస్థల అధినేత కదారి అనంతరెడ్డితో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు విద్యార్థిని ఎంపిక

**ప్రజాపక్షం/సుల్తానాబాద్:** జిల్లాస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటికిలకు ఎంపికైన ఇండియన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థిని శ్రీనిధి ని పాఠశాల యజమాన్యం అభినందించింది. జులై 19న రామగుండంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల మైదానంలో పెద్దపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో 14 సంవత్సరాల బాలికల విభాగంలో కె శ్రీనిధి 60 మీటర్ల పరుగు పందెంలో సిల్వర్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికయింది. రాష్ట్రస్థాయి ఎంపికైన విద్యార్థినిని పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ అభినందించారు. ఎంపికైన విద్యార్థిని ఈనెల 3వ తేదీన హనుమకొండ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననుంది.ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, శివ, సతీష్, మమత, విద్యార్థులు పాల్గొన్నారు.



## గడి బురుజు భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

**ప్రజాపక్షం/కోరుట్ల:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని కోట, గడి బురుజుల యొక్క గ్రామ కుంటనాకు చెందిన భూములు, భూ కబ్జాల నుండి కాపాడాలని ప్రజా సంఘాల డిమాండ్ చేశారు. శనివారం రోజున కోరుట్ల డివిజన్‌లోని సి ప్రభాకర్ భవనంలో అఖిల పక్ష పార్టీలు మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలోని సుతారి రాములు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ప్రజా సంఘాలు నాయకులు మాట్లాడుతూ గడి బురుజు అభది స్థలం 321 గుంటల స్థలాన్ని ప్రజా ప్రయోజనాల నిమిత్తం గతంలో మున్సిపల్ కౌన్సిలర్ తీర్మానం ప్రకారం కూరగాయల మార్కెట్‌కు లేదా మున్సిపల్ పార్కులకు కేటాయించాలని తీర్మానం ఇచ్చారు. గతంలో గడి బురుజుల చుట్టూ 300 మీటర్ స్థలాన్ని వదిలిపెట్టి, ఇంటి నిర్మాణానికి చేపట్టాలని నిబంధన బలపరచడమైనది. అట్టి నిబంధనలన యధావిధిగా కొనసాగించాలని తీర్మానం చేయగా, తీర్మానాన్ని జిల్లా కలెక్టర్ , పార్లమెంట్ సభ్యులు అరవింద్, శాసనసభ్యులు కె.సంజయ్, కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు దృష్టి సారించి వెంటనే ప్రభుత్వం పరంగ తగు చర్యలు తీసుకొని ఆ గ్రామ కంఠస్థల భూములను వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ చెన్న విశ్వనాథం, సిపియం జిల్లా కమిటీ సభ్యులు జి.తిరుపతినాయక్, భూమేశ్వర్, అన్వర్, గజ్జెలి రాజ గణేష్, ముజాయిత్, తెలంగాణ గిరిజన సంఘం (టిజిఎస్), నాయక్, సీపీఐ సీనియర్ నాయకుడు మౌలానా, రామీల రాంబాబు, శంకర్, ఎల్లా పోశయ్య, బీఆర్ఎస్ నాయకుడు భూపల్లి నగేష్, సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ రావడంతో ప్రారంభించుకోలేకపోయాం



**ప్రజాపక్షం/పెద్దపల్లి:** గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎల్లంపల్లి వద్ద గోదావరి నదిపై శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మించినప్పటికీ ఇక్కడి రైతులకు చుక్క నీరు ఇవ్వకుండా అరిగోస పెట్టింది కాంగ్రెస్ పార్టీ వారు కాదా అని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ ప్రశ్నించారు.ఎక్కడో ఉన్న శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నీటి పైనే రామగుండం రైతులు ఆధారపడాల్సి దుస్థితికి కారణం కాంగ్రెస్ పార్టీ వారిని ధ్వజమెత్తారు. చివరి ఆయకట్టు రైతుల పంట పొలాలకు నీళ్లు అందక పంటలు ఎండిపోతుంటే రామగుండం రైతుల కోసం ఒక ఎత్తిపోతల పథకం నిర్మించాలని బీఆర్ఎస్ పార్టీ మొదటిసారి అధికారంలోకి వచ్చాక అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ 2017 డిసెంబర్‌లో రూ.72 ఓట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ పథకానికి భూమి పూజ చేసేందుకు 2018 ఫిబ్రవరి 27న అప్పటి సీఎం కేసీఆర్ స్వయంగా ముర్ మూర్ గ్రామానికి వచ్చారని చెప్పారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే ఓటు ద్వారా కర్రు కాల్చి వాత పెడతారని కోరుకంటి చందర్ హెచ్చరించారు. ఎన్నికల కోడ్ రావడంతో రామగుండం ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించుకోలేకపోయామని, రామగుండం రైతులకు అన్ని విషయాలు తెలుసునని అన్నారు.

## అరుణ నారదభట్లకు సినారె సాహిత్య పురస్కారం



**ప్రజాపక్షం/ముత్తారం/ మంథని :** ప్రముఖ కవయిత్రి అరుణ నారదభట్ల ప్రతిష్ఠాత్మక సినారె సాహిత్య పురస్కారానికి ఎంపికయ్యారు. ప్రముఖ సాహిత్య సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ మహాకవి సినారె కళాపీఠం ఆమెను ఈ పురస్కారానికి ఎంపిక చేసింది. సినారె 94 వ జయంతి సందర్భంగా ఈనెల 3న (ఆదివారం) ఆమెకు ఈ అవార్డును ప్రదానం చేయనున్నారు. పెద్దపల్లి జిల్లా మంథనికి చెందిన అరుణ ప్రస్తుతం హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నారు.ఆమె ఇప్పటికే రెండు వచన కవితా సంపుటాలను వెలువరించారు. 2016లో ఇన్నాళ్ల మౌనం తర్వాత, 2022లో లోపలి ముసురు పేరుతో కవితా సంపుటాలను ప్రచురించారు. మరో వచన కవితా సంపుటి ముద్రణకు సిద్ధంగా ఉంది. నా అమర్ నాథ్ యాత్ర పేరుతో ఒక ట్రావెలాగ్‌ను ఆమె వెలువరించారు. పద్య రచనలోనూ ఆమెది అందెవేసిన చేయి. 500కు పైగా అంశాలపై ఆమె ఛందోబద్ధ పద్యాలు రచించారు. అనంత ఛందస్సౌరభాలు శీర్షికన వెలువడిన పద్య సంకలనంలో వంద వృత్తాలతో వంద మంది కవుల పద్యాలు ఉండగా వాటిలో అరుణ పద్యాలకూ చోటు దక్కింది. వచన కవిత్వంలో ఆమెది ప్రత్యేక శైలి. ప్రకృతికి సంబంధించిన అంశాలు, తాత్విక, సామాజిక అంశాలు, మానవ సంబంధాలు, టెక్నాలజీ పరుగులో మారుతున్నజీవన విధానాలపై ఆమె లోతైన కవితలు రచిస్తుంటారు. అనేక పత్రికల్లో ఆమె రాసిన కవితలు అచ్చయ్యాయి.అరుణ భర్త ఎం.నారాయణ శర్మ ప్రముఖ సాహిత్య విమర్శకులు. అరుణ సినారె పురస్కారానికి ఎంపిక కావడం పట్ల సమైక్య సాహితీ సహా పలు సాహితీ సంస్థలు హర్షం ప్రకటించాయి.తాజాగా మహాకవి సినారె కళా పీఠం వారి సినారె సాహిత్య పురస్కారానికి ఎంపికయ్యారు. ఆదివారం ఉదయం హైదరాబాద్ తుర్కయాంజల్ లోని బీఆర్ కన్వెన్షన్ హాలులో ఈ కార్యక్రమం జరగనుంది. ప్రఖ్యాత కవులు నందిని సిధారెడ్డి, ఏనుగు నరసింహారెడ్డి , నేటి నిజం పత్రిక సంపాదకులు భైస దేవదాస్ తదితరులు ఈ కార్యక్రమంలో అతిథులుగా పాల్గొననున్నారు. అరుణతో పాటు మరో 12 మందికి కూడా సినారె పురస్కారాలను అందజేయనున్నారు.

## తల్లిపాలు బిడ్డకు వ్యాక్సినులా పనిచేస్తాయి

**ప్రజాపక్షం/జగిత్యాల:** తల్లిపాలు బిడ్డకు వ్యాక్సిన్‌లాగా పనిచేస్తాయని, బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రు పాలు తాగించాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కవితారాణి అన్నారు . జగిత్యాల పట్టణంలోని చిలుకవాడ, కాపువాడ, అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం తల్లి పాల వారోత్సవాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కవితారాణి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగష్టు మొదటి వారంలో తల్లిపాల వారోత్సవాలు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, తల్లి పాలు ఎంతో శ్రేయస్కరమని, వీటిలో అనేక పోషకాలతో పాటు విటమిన్లు ఉంటాయన్నారు. బిడ్డ పుట్టిన తర్వాత ఆరు నెలల వరకు కేవలం తల్లి పాల మీదనే పెంచాలని, దాంతో పాటు పోషకాలు అందించాలన్నారు. గర్భిణీలకు, సీమాంతాలు, పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు దయావతి, పవిత్ర, ఏఎన్‌ఎం మాదేశీ శిరీషా, లావణ్య, ఆయా స్వరూప పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య



**ప్రజాపక్షం/వీర్నపల్లి:** ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని మండల విద్యాధికారి తుమ్మ శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని రంగంపేట గ్రామ ప్రాథమిక పాఠశాలను సందర్శించి ఆయన మాట్లాడారు. ప్రభుత్వ బడుల్లో చదువుకొనే విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు పోటీగా బాగా చదువుకొని తల్లి దండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించి, వారని ప్రస్తుతం ఉన్న పోటీ ప్రపంచంలోని సవాళ్లను ఎదుర్కోనే విధంగా ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని అన్నారు. అనంతరం జనరల్ నాలెడ్జ్‌లో ప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పిన విద్యార్థులకు పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగు ప్రవీణ్, ఉపాధ్యాయులు ముక్క దేవరాజ్, బానల సుమలత, చేకూటి రాజాశేఖర్ ఉన్నారు.

## ఘనంగా స్నేహితుల దినోత్సవం



**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** కరీంనగర్‌లోని మానేరు విద్యాసంస్థలలో ముందస్తుగా స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా ఏర్పాటు చేసిన కేకును మానేరు విద్యాసంస్థల ప్రిన్సిపాల్ సరితారెడ్డి కట్ చేసి విధ్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్య జీవితంలో తల్లిదండ్రులతో పాటు స్నేహితుని పాత్ర ఉంటుందన్నారు. స్నేహితుల దినోత్సవం సంధర్భంగా పలువురు విధ్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. కార్యక్రమంలో మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డితో పాటు ఉపాధ్యాయులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

## తల్లిపాలతో బిడ్డకు ఎంతో ఆరోగ్యం

**ప్రజాపక్షం/ముత్తారం:** తల్లిపాలతో బిడ్డ ఎంతో ఆరోగ్యంగా ఉంటుందని అంగన్వాడీ టీచర్ శోభ అన్నారు.శనివారం ముత్తారం మండలంలోని పోతారం అంగన్వాడి సెంటర్ లో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆదేశాల మేరకు తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ శోభ మాట్లాడుతూ తల్లిపాలు శ్రేష్టమని, వీటిని తాగడం వల్ల బాలలకు ఎలాంటి ప్రాణాంతక వ్యాధులు దరిచేరవని చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సతీష్,ఏఎన్ఎం కళావతి, అంశం వర్కర్ జోష్ణ, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌కు ఘన సన్మానం



**ప్రజాపక్షం/ముత్తారం:** కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య ను పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలో ని అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుల బర్ల రాజు, తిరుపతి,ఎడ్ల రవీందర్,లక్కం రాజు, అంజి ఆధ్వర్యంలో శనివారం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజయ్య నివాసంలో వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులతో పాటు సీనియర్ నాయకులు ఉన్నారు.

## మల్లారం గ్రామపంచాయతీ వద్ద ఉచిత వైద్య శిబిరం

**ప్రజాపక్షం/వేములవాడ:** వేములవాడ రూరల్ మండలంలోని మల్లారం గ్రామపంచాయతీ ఆవరణలో మండల వైద్యాధికారిణి డాక్టర్ దివ్యశ్రీ ఆదేశాల మేరకు ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. 79 మంది ని పరీక్షించి ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ తాజుద్దీన్, ఆరోగ్య పర్యవేక్షకులు గంగమరాజు, ఏఎన్ఎంలు పద్మ, కవిత మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం

**ప్రజాపక్షం/కొడిమ్యాల:** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం రోజున ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పెద్ద సంఖ్యలో పాల్గొని కళాశాల ఆవరణలో మైదానంలో పిచ్చి మొక్కలు తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కే.వేణు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ బి.భాస్కర్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** ఈనెల 1 నుంచి ఏడో తేదీ వరకు ,నిర్వహించు తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని గొల్లపల్లి సెక్టర్ పరిధిలోని దమ్మన్నపేట (రాజోల్ల పల్లె ) ఇబ్రహీం నగర్ సెక్టర్ పరిధిలోని భీం రాజుపల్లె గ్రామాల్లోని అంగన్వాడి కేంద్రాల్లో శనివారం సూపర్వైజర్లు జానకి ,జ్యోతి ఆదేశాల మేరకు తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ,అంగన్వాడి టీచర్లు మాట్లాడుతూ తల్లిపాల ఆవశ్యకత గురించి వివరించారు.బిడ్డ పుట్టిన వెంటనే మొదటి గంటలోపే కచ్చితంగా ముర్రు పాలు పట్టించాలని తద్వారా శిశువు ఆరోగ్యంగా ఎదుగుతాడని ముర్రు పాలలో వ్యాధి నిరోధక శక్తి ,కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటుందని తల్లులకు వివరించారు.తల్లిపాలలో రోగ నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని ,తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం వలన పిల్లలు అనేక వ్యాధుల నుండి రక్షించబడతారని వివరించారు. తల్లి పాలు ఇవ్వకపోవడం వల్ల విరోచనాలు ,నిమోనియా ,శ్వాసకోశ వ్యాధులు జబ్బులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ,తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం వలన



రొమ్ము క్యాన్సర్ ,అండాశయ క్యాన్సర్ నివారించవచ్చని తెలిపారు . (ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సైండ్ల రజిత ,రేవెల్ల రాజ సులోచన ,ఏఎన్ఎం రాజ మల్లేశ్వరి ,ఎం ఎల్ హెచ్ పి సహనాభి ,ఆశ కార్యకర్తలు, గర్భవతులు ,బాలింతలు పాల్గొన్నారు.

## హరిహర క్షేత్రంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు

**ప్రజాపక్షం/నిర్మల్‌టౌన్ :** నిర్మల్ జిల్లా కేంద్రంలో శ్రావణ శనివారాన్ని పురస్కరించుకొని స్థానిక హరిహర క్షేత్రం మల్లన్న గుట్ట యుందు 108 పీటర్ల తో సామూహిక సత్యనారాయణ వ్రతాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ వ్రతంలో పట్టణ ప్రజలే కాకుండా వివిధ గ్రామాల నుండి కూడా ఎందరో మంది భక్తులు విచ్చేసి స్వామివారి యొక్క వ్రతాన్ని ఆచరించారు.తదనంతరం వచ్చినటువంటి భక్తులందరికీ కూడా ఆలయ ధర్మకర్తలు అల్లోల వినోదమ్మ మురళీధర్ రెడ్డి దంపతుల సహకారంతో ఆలయ గురుస్వామి మూర్తి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ కోశాధికారి వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో గురు స్వాములు దేవేందర్ యువరాజ్ శంకర్ బద్రి శ్రీను ఆనంద్ సంతోష్ పాల్గొన్నారు.

## వ్యవసాయ పథకాలపై రైతులకు అవగాహన కార్యక్రమం

**ప్రజాపక్షం/పెంబి :** పెంబి మండలంలోని బావాపూర్,సింగపూర్, రాజుర గ్రామాల్లో బ్యాంకు అధికారులు శనివారం రైతులకు వ్యవసాయ సంబంధిత పథకాలపై అవగాహన కలిగేలా కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించి పంట రుణాలకు సంబంధించి వివరాలన్నింటిని రైతులకు అర్థమయ్యేలా వివరించారు.ఖానాపూర్, పెంబి పరిసర ప్రాంతాలలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తె లంగాణ గ్రామీణ బ్యాంకు వారి ఆధ్వర్యంలో రైతులకు ఉపయోగపడేలా కోల్డ్ స్టోరేజీల నిర్మాణానికి సహకారం అందిస్తామని లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్ తెలిపారు.ఈ కార్యక్రమాలో జిల్లా పరిశ్రమల శాఖ మేనేజరు నరసింహారెడ్డి, శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రియేషన్స్ బోటిక్ ప్రారంభం

**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్:** జగిత్యాల జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణవాడలోని శ్రీలత క్రియేషన్స్ బోటిక్‌లో పునర్ఆన్‌లైన్ కోర్సెస్ బ్రాంచిని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత సురేష్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభం చేశారు.ఈ సందర్భంగా దావ వసంతసురేష్ మాట్లాడుతూ మహిళలు ఇలాంటి అన్ని రంగాలలో ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హైదారాబాద్ పునర్ మేనేజర్ నిఖిల, పిఏసిఏస్ చైర్మన్ పి.మహిపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ జయశ్రీ రఘు, సామాజిక కార్యకర్త తావుటు రాంచంద్రం, టి.శ్రీదేవి, జిల్లా వజ్రమాల, శ్రీలత, శ్రీష్మ, శ్రీనిష్ఠ, కొండూరి కళ్యాణ్, కస్టమర్లు తదితరులు పాల్గొన్నారు

## మహిళలు ఆర్థికంగా ఎదగాలనే ప్రభుత్వ పథకాలు

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** మహిళ సంఘాల సభ్యులకు ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన కల్పించాల్సిన బాధ్యత మండల సమాఖ్య ప్రతినిధులపై ఉందని జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారి రఘువరణ్ అన్నారు. జగిత్యాల జిల్లా సమాఖ్య కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం జిల్లా సమాఖ్య సమావేశంలో డి.ఆర్.డి.ఓ రఘువరన్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా డి.ఆర్.డి.ఓ రఘువరన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను మహిళల ఆర్థికంగా అధివృధి చెందాలని పలు రకాల సంక్షేమ పథకాలను ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెడుతుందని పథకాలను పేద మహిళలకు అందేలా కృషి చేయాలనీ ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల ద్వారా లభిస్తున్న వివిధ ఆదాయభివృద్ధి కార్యక్రమాలు ఏర్పాటు చేయించి వారి ఆర్థిక స్థితిగతులను మెరుగు పరిచేలా కృషి చేయాల్సిన బాధ్యత మండల సమాఖ్యలదని అట్టి బాధ్యతలు అమలు పరిచేలా పర్యవేక్షణ జిల్లా సమాఖ్య కృషి చేయాలనీ అలాగే ప్రభుత్వ హాస్టల్స్ కి కాస్మోటిక్స్ సరఫరా మహిళా సంఘాల వారు సప్లయ్ చేయడానికి సెర్ప్ నుండి ఆదేశాలు వచ్చాయని అన్నారు. కాబట్టి సంబంధిత మండలాల నుండి ప్రపోజల్స్ లాగిన్ లో ఎంట్రీ చేయాలనీ, రాబోవు సీజన్ లో ఐకేపీ కొనుగోలు కేంద్రాలు పెంచేలా కార్యాచరణ జరుగుతుందని, జిల్లా సమాఖ్య క్యాంటిన్ ని ఆధునిక హంగులు చేసేలా చూడాలని, ఉల్లాస్ సర్వే పూర్తి చేయాలనీ, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు రెండో జత త్వరితగతిన కుట్టి ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డి.పి.యం.లు విజయ భారతి, నారాయణ, రమేష్, నాగేశ్వర్ రావు, స్త్రీనిధి ఆర్.యం. రాంనారాయణ, జిల్లా ఎపియంలు కే.చక్రవర్తి, ఆర్. త్రివేణి, వి. గంగాధర్, ఏ. శ్రీనివాస్, యం.డి. అహ్మద్ హుస్సేన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ పూర్ వాసికి అగ్రికల్చర్‌లో డాక్టరేట్



**ప్రజాపక్షం/గొల్లపల్లి:** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని లక్ష్మీ పూర్ గ్రామానికి చెందిన గుడ్ల మహేష్ వ్యవసాయ శాస్త్రంలో పిహెచ్డి డిగ్రీ పూర్తి చేసి డాక్టరేట్ పొందారు.
శనివారం హైదరాబాదులోని రాజేంద్రనగర్ లో ఉన్న తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్నారు. ప్రొఫెసర్ జానయ్య పర్యవేక్షణలో వరిలో ప్రోటీన్ల పరిమాణం లక్షణాల విశ్లేషణ అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను మహేష్ కు డాక్టరేట్ లభించింది . ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ జానయ్య మాట్లాడుతూ వరిలో ప్రోటీన్ల పరిణామాన్ని విశ్లేషించడం ద్వారా మెరుగైన విత్తనాల అభివృద్ధికి దోహదపడేందుకు ఈ పరిశోధన ఉపయోగపడుతుందని అన్నారు.లక్ష్మీ పూర్ గ్రామానికి చెందిన యువకుడు అగ్రికల్చర్ లో డాక్టరేట్ పొందడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## వారం రోజులు రక్షాబంధన్ వారోత్సవాలు..



**ప్రజాపక్షం/నిర్మల్‌టౌన్:** నిర్మల్ జిల్లాలో రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకొని వారం రోజులపాటు రక్షాబంధన్ వారోత్సవాలను స్వప్న మల్లీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యలు శశికాంత్ పేర్కొన్నారు. శనివారం రోజు వారోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను నిర్మల్ లోని ప్రెస్ క్లబ్లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్షా బంధన్ వేడుకల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు సుమారు లక్ష కరపత్రాలను పంపిణీ చేసేందుకు ఈ కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ గాయత్రి మంత్రాన్ని పఠిస్తూ, కోటి హనుమాన్ చాలీసా పారాయణంలో పాల్గొనాలన్నారు. నేటి సమాజంలో యువత చెడుదారిలో నడుస్తున్న తరుణంలో వారిలో మార్పు తీసుకువచ్చేందుకే ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని చేపట్టిన శేట్పల్లి అరుణ్ శర్మను ఆయన అభినందించారు. ఇందులో సాదం ఆనంద్, కత్రోజ్ అశోక్ చారి,త దితరులు ఉన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మంత్రి అడ్లూరి



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని శ్రీ రాములపల్లె గ్రామానికి చెందిన తునికి శ్రీనివాస్ శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో దురదృష్టవశాత్తూ మృతి చెందగా విషయం తెలుసుకున్న రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రివ అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ శనివారం శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం గోవిందుపల్లి గ్రామానికి చెందిన బోనగిరి సూర్య ఇటీవల మృతి చెందగా మంత్రి వారి కుటుంబాన్ని పరామర్శించారు.వారి వెంట ఏఎంసీ చైర్మన్ భీమ సంతోష్ ,వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి ,చిర్ర గంగాధర్ ,రాపల్లి గంగన్న ,కిష్టంపేట రమేష్ రెడ్డి ,ఓరగంటి తిరుపతి ,ప్రవీణ్ గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్:** జగిత్యాల జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని నెల రోజుల (ఆగష్టు 1నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ తెలిపారు. పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు సభలు సమావేశాలు నిర్వహించరాదని అన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టారాదని ఎస్పీ సూచించారు. జిల్లా ప్రజలు పోలీసులకు ఇట్టి విషయంలో సహకరించాలని, శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతర శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

## అన్నదాన కార్యక్రమం

**ప్రజాపక్షం / మెట్‌పల్లి :** పట్టణంలోని లయన్స్ క్లబ్ కోశాధికారి వేములవాడ చంద్రశేఖర్ జన్మదిన సందర్భంగా లయన్స్ క్లబ్ వారి ఆధ్యర్యంలో శనివారం ప్రభుత్వ సామాజిక వైద్యశాలలో అధ్యక్షుడు వెల్మల శ్రీనివాసరావు రోగులకు పండ్లు, అన్న వితరణ పంపిణీ చేశారు. వారి వెంట కార్యద్మి జైపాల్ రెడ్డి, జెడ్ సి పోలిస్ శ్రీనివాస్, ఇల్లెందుల శ్రీనివాస్. మర్రి భాస్కర్, నాంపల్లి వేణుగోపాల్, ఆ్రలౌండర్ గంగాధర్, తదితరులు పాల్గోన్నారు.

## మంద కృష్ణ మాదిగ సభను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/సారంగాపూర్:** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామంలో శనివారం పేదల పెద్ద కొడుకు సబ్బండ అణగారిన వర్గాల ఆశా జ్యోతి మందకృష్ణ మాదిగ అని ఎమ్మార్పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ ఆధ్వర్యంలో పెన్షన్ దారులు, దివ్యాంగులు, వృద్ధులతో సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ దారులు అందరికి ఎన్నికల సమయంలో పెన్షన్స్ పెంచుతామని హామీ ఇచ్చిందని, హామీ ఇచ్చి ఇప్పటివరకు పెంచకపోవడం నిరసిస్తూ ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఆగస్టు 13న ఛలో హైదరాబాద్ దివ్యాంగుల మహా గర్జన విజయవంతం చేయడంలో భాగంగా ఆగస్టు 6న జగిత్యాల ఎల్‌జి గార్డెన్‌లో దివ్యాంగుల మహాగర్జన నిర్వహించడం జరుగుతుందని, ఈ సభకు మందకృష్ణ మాదిగ వస్తున్నారని ఈ సభను వృద్ధులు, వికలాంగులు ఇతర పెన్షన్ దారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంల మాదిగ కుల సంఘ నాయకులు మోదీగం మల్లేష్, కోలపాక సతీష్, తోట రాజాం, మొదిగం రాజ నర్సయ్య, మహిళలు ముత్తమ్మ, రాజవ్వ, నర్సవ్వ, గౌరవ్వ, రాధ, లక్ష్మి , అంజమ్మ, శంకరమ్మ, జమున తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రిగా మార్చాలి

**ప్రజాపక్షం/ జన్నారం :** ప్రభుత్వ ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రికిగా మార్చాలని సిపిఎం నాయకులు అన్నారు. శనివారం సిపిఎం మండల కమిటి ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సిపిఎం బృందం సందర్శించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు పైళ్ల ఆశయ్య మాట్లాడుతూ జన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆరు పడకల నుంచి 30 పడకల హాస్పిటల్‌గా మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదే విధంగా జన్నారం మండలం చుట్టుపక్కల అనేకమైనటువంటి ఆదివారి గూడెం, పేదల టైగర్ జోన్ కవ్వాల్ ఏరియా దీని వల్ల వెనుకబడి ఉన్న ప్రాంతం అనేక ఆదివాసి తెగలు నివరించేటటువంతి ప్రాంతాలుగా జన్నారం మండలం ఉన్నందున ఇక్కడి పేదలు ఆరోగ్యానికి సరైన వైద్యం అందక ప్రాణాలు కోల్పోతున్నారని ఆశయ్య అవేదన వ్యక్తం చేశారు. ఆదివాసి మహిళలు, దళితులు రక్తహీనత టిబి, లివర్, కిడ్నీ జబ్బులతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మహిళలకు గైనకాలజిస్ట్ ఏర్పాటు చేయాలని, పెద్ద పెద్ద రోగాలు వస్తే టెస్టులు సంబంధించి మంచిర్యాలకు, జగిత్యాల పోవాల్సిన పరిస్థితి పేదలకు దాపురించిందని అననారు. గుండె జబ్బులు, కిడ్నీ లివర్ సంబంధిత వీటి కూడా పరీక్షలు చేసే విధంగా ఇక్కడ ల్యాబ్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఆయుర్వేద హాస్పిటల్ కూడా జన్నారంలో ఉన్నదని దీనికి సంబంధించి రెండు నెలలుగా ప్రత్యేక డాక్టర్ లేకపోవడంతో రోగులు ఇతర ప్రాంతాలకు వెళ్తున్నారని, ఆయుర్వేద డాక్టర్‌ను వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల క ఆర్యదర్శి కనికరపు అశోక్, మండల కార్యవర్గ సభ్యులు కె. బుచ్చయ్య, మంగిడి జయ, గుడ్ల రాజన్న, ప్రమీల, పత్రం రవికుమార్, అంబటి లక్ష్మ ణ్, అబ్దుల్లా, తుడుస్పం గంగు, పాల్గొన్నారు.



# ఆటో పోయిందన్న మనస్తాపంతో యువతి ఉరి

**ప్రజాపక్షం/ నెన్నెల్, బెల్లంపల్లి :** ఆటో తిరిగి రాకపోయిందన్న బాధను తట్టుకోలేక నెన్నెల్ మండలం ఖర్జీ గ్రామానికి చెందిన యువతి అద్దరపల్లి మమత (19) ఉరివేసుకొని మృతిచెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖర్జీకి చెందిన కూలీ నాగేష్ పెద్ద కుమార్తె మమత ఓ సంవత్సరం క్రితం బెల్లంపల్లి ప్రాంతానికి చెందిన ఖాజా అనే వ్యక్తి వద్ద నుంచి, మైలారం గ్రామానికి చెందిన మల్లేష్ ద్వారా టిఎస్20టి1162 నంబరు గల ఆటో కొనుగోలు చేసింది. ఇప్పటి నుంచి ఆమె స్వయంగా ఆ ఆటో నడుపుతూ జీవనం సాగిస్తూ వచ్చింది. కాగా నెల రోజుల క్రితం ఫైనాన్స్ సంస్థ ప్రతినిధులు ఆ ఆటోను తీసుకెళ్లారు. డబ్బులు పూర్తిగా చెల్లించినా బండి తీసుకుపోయారన్న విషయంపై మమత తీవ్ర మనస్థాపానికి గురైతంది. ఆటోను తిరిగి ఎలా తెచ్చుకోవాలో, డబ్బులు పోయాయని బాధతో తీవ్ర మానసిక వేదనకు లోనైంది. ఆత్మహత్యకు ముంమదు ఓ లేఖ రాసి, ఇంట్లో దూలకు తాడితో ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడింది. ఆమె తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నెన్నెల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం



**ప్రజాపక్షం/ సిర్పూర్ (టి) :** పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరి సామాజిక బాధ్యతగా మొక్కలు నాటుదాం .. పర్యావరణాన్ని కాపాడుదాం అని ఇంచార్జ్ రేంజ్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ అన్నారు. స్వచ్ఛమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కోసం నాటిన ప్రతీ మొక్కను కాపాడుకోవాల్సిన బాధ్యతను ప్రతీ ఒక్కరూ తీసుకోవాలన్నారు. సిర్పూర్ టి మండలంలోని ఇటుకలపహాడ్ గ్రామంలో జరిగిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా సిర్పూర్ టి లోని ఈడెన్ గార్డెన్స్ పాఠశాల విద్యార్థులు ఇటుకల పహాడ్ గ్రామంలోని ఎంపిపిఎస్ పాఠశాల విద్యార్థులు మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులకు అడవిలోని వివిధ నీటి కుంటలు, అడవి జంతువుల అడుగులను చూపించి జీవవైవిధ్యం యొక్క ఆవశ్యకతను, దాని కోసం ఫారెస్ట్ డిపార్ట్మెంట్ చేస్తున్న కృషిని వివరించారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్లు, మోహన్ రావు, మోతిలాల్, అతారుద్దీన్, వందన, బీట్ ఆఫీసర్లు లక్ష్మి , సంతోష్, మల్లికార్జున్, అరవింద్, నరేష్, అరుణ్, వాచర్లు, తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు పిల్లల ఆరోగ్యానికి ఎంతో మేలు



**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఖానాపూర్ నియోజకవర్గం పెంబి మండలం నాగపూర్ గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు అంగన్వాడి కేంద్రం లో నిర్వహించారు.శనివారం నాగపూర్ అంగన్వాడి కేంద్రంలో సూపర్వైజర్ శ్రీలత,పంచాయతీ కార్యదర్శి అనూష కలిసి తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించారు.తల్లి ఎన్ని పనులున్నా పిల్లల ఆకలి మరచి ఉండదని,పిల్లలు పుట్టగానే ముర్రిపాలు పట్టించడం వల్ల వారి ఆరోగ్యానికి ఎంతో మేలని,పుట్టిన గంట నుండి ఆరు నెలల వరకు తల్లిపాలె పిల్లలకి ఆహారం అని,అలాంటి పాలు ఇవ్వడం చేయకూడదని అన్నారు.అంగన్వాడి కేంద్రానికి వచ్చిన గర్భిణీలతో ప్రతి నెల హాస్పిటల్లో చూయించుకోవాలని,బలమైన ఆహారం ఎక్కువ నీరు ఇలాంటి అలవాటు కలిగి ఉంటేనే పుట్టే పిల్లలు ఆరోగ్యంగా పుడతారని అన్నారు.పాలిచ్చే తల్లులు పిల్లల పాలిచ్చేటప్పుడు చూపులతోపాటించాలని,అలా పాటించుకుంటే పిల్లలకు ఇన్ఫెక్షన్ కలిగిన అనారోగ్య బారిన పడతారని సూచించారు.అంగన్వాడి కేంద్రంలో పిల్లల హాజరు పట్టికని,అదేవిధంగా వారికి అందించే ఆహారాన్ని గురించి అంగన్వాడి టీచర్ సంపూర్ణ అని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో గర్భిణీలు,అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

# పశు యజమానులకు నష్టపరిహారం అందజేత



**ప్రజాపక్షం/సిర్పూర్ (టి):** సిర్పూర్ (టి) మండలంలో పెద్దపులి దాడిలో మరణించిన పశువుల యజమానులకు ఇంచార్జ్ రేంజ్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ నష్టపరిహారం అందజేశారు. చీలపల్లి గ్రామానికి చెందిన జంటె బదిరామ్, లింబుగూడ గ్రామానికి చెందిన కోడ్ప జైతు, గుర్నులె మొతిరాం మరియు ఇటుకలపహాడ్ గ్రామానికి చెందిన నికోడే గణపతి, కొట్రంగ సత్యనారాయణలకు చెందిన పశువులు అడవిలో మేతకు వెళ్లగా పెద్దపులి దాడిలో మరణించాయి. ఆయా పశువుల యజమానులకు శనివారం ఇంచార్జ్ రేంజ్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా నష్టపరిహారం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవి జంతువుల దాడిలో పశువులు మరణించినట్లయితే వెంటనే ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించాలని, విచారణ జరిపి నష్టపరిహారం అందజేస్తామని, అడవి జంతువులకు ఎలాంటి హాని తలపెట్టవద్దని తెలియజేశారు.

# బిజెపి నుండి కాంగ్రెస్‌లో చేరిక..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షుడు కుచాడి శ్రీహరిరావు క్యాంపు కార్యాలయంలో సారంగాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొత్త కాపు పోతా రెడ్డి,ఆడెల్లి టెంపుల్ డైరెక్టర్ బట్టు భోజన్న ఆధ్వర్యంలో సారంగాపూర్ మండలం కౌట్ల బి గ్రామానికి చెందిన దేవుళ్ళ పోశెట్టి బిజెపి పార్టీ నుంచి,కాంగ్రెస్ పార్టీలో నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షుడు కూచడి శ్రీహరి రావు సమక్షంలో కాంగ్రెస్ కండువా వేసి పార్టీ లోకి ఆహ్వానించారు.బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు ఎప్పటికప్పుడు నెరవేర్చుకుంటూ మందుకు సాగుతుంది,కాంగ్రెస్ పార్టీని సంక్షేమ పథకాలను చూసి ఇతర పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నరు.రానున్న స్థానిక ఎన్నికల్లో సర్పంచులు ఎంపీటీసీలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.అలాగే సారంగాపూర్ మండల వంగ భూమా రెడ్డి కి సారంగాపూర్ మండల కన్వీనర్ అధ్యక్ష పదవి ఇవ్వాలని ఆయనకు మద్దతుగా సారంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు డిసిసి నిర్మల్ జిల్లా అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావుని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అబుల్ ఆది,మార్కెట్ డైరెక్టర్ లు కొత్త కాపు పోత రెడ్డి,ముక్తార్,ముత్యం రెడ్డి,సూభాష్ రెడ్డి,సదా ప్రశాంత్ అడెల్లి టెంపుల్ డైరెక్టర్ బట్టు భోజన్న,సారంగాపూర్ సోషల్ మీడియ కో ఆర్డినేటర్ సాక్ పెల్లి సురేందర్,మాజీ మార్కెట్ చైర్మన్ లు శ్రీనివాస్ రెడ్డి,రవీందర్ రెడ్డి,తాజ మాజీ సర్పంచ్ లు తాజ మాజీ సర్పంచ్‌లు,తాజ మాజీ ఎంపీటీసీ లు సారంగాపూర్ మండల నాయకులు,అభిమానులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచిత కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకోండి




**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ :** సిర్పూర్ పేపర్ మిల్స్ లిమిడెడ్ (ఎస్‌పిఎం) యాజమాన్యం ఆధ్వర్యంలో కార్పొరేట్ సామాజిక మాధ్యత (సిఎస్ ఆర్) నిధి కింద మహిళల కోసం ప్రత్యేకంగా ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఈనెల 13న ప్రారంభిస్తున్నట్లు ఎస్‌పిఎం యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ నిపుణులతో 45 రోజుల పాటు నిర్వహిస్తామన్నారు. శిక్షణ పూర్తిచేసిన వారికి సర్టిఫికెట్లను అందజేయనున్నట్లు తెలిపారు. కాగజ్‌నగర్‌లోని (సింగానియా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఎస్పియం కన్జ్యూమర్ స్టోర్) ప్రాంగణంలో శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న వారు పోస్టర్‌లో ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు 9866257509 సుశీల, 8374727709 శివకుమార్‌లను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పర్శ్ సోషల్ ఫౌండేషన్ ద్వారా అమలు చేస్తుదని జె.కె పేపర్ లిమిటెడ్ అండ్ సిర్పూర్ పేపర్ మిల్స్ లిమిటెడ్ మద్దతు ఇస్తుందని పేర్కొన్నారు.

# ఘనంగా కోటి పార్థివలింగార్చన మహోత్సవం

**ప్రజాపక్షం/జన్నారం:** జన్నారం పట్టణ ఆర్యవైఖ్య సంఘం ఆధ్వర్యంలో కన్వీనర్ ద్యావరశెట్టి రజిత మహిలా బృందం సహకారంతో కోటి పార్థివలింగార్చన మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది ముందుగా దీపారాధన, కలశస్థాపన, గణపతి, గౌరీపూజ, నవగ్రహా ఆరాధన, భక్తులచే పుట్టమన్నుతో 108 పార్థవ లింగాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాసర సరస్వతి స్తూప పార్థివ లింగస్తుప సహిత ద్వాదశ జ్యోతిర్లింగ మందిర వ్యవస్థాపక అధ్యక్షులు శివశ్రీ నిర్మల అంబికానాథ శర్మ, ఆర్యవైశ్య సంఘం మండల అద్యోఉడు జక్కు భూమేష్, గోపాల కృష్ణ, మల్యాల కిరణ్, పాల్గొన్నారు.

# ప్రత్యేక పంచాయతీ, రహదారి అభివృద్ధికి వినతి

**ప్రజాపక్షం/జన్నారం:** వెంకటాపూర్ గ్రామ పంచాయతీలోని లేమూరు, గుడిపల్లి, ఎమ్మెల్యే కాలనీ ప్రాంతాలను వేరుచేసి ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరుతూ బిజెపి నేతలు చెన్నూరు ఎంఎల్ఎ, రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లేమూరు ప్రాంతానికి సుమారు 1000 పైగా జనాభా, 5 వార్డులు, వేరు బూత్ ఉన్నాయని, అన్ని అర్హతలు ఉన్న ఈ శివారును కొత్త పంచాయతీగా ప్రకటించాలని అన్నారు. అదిల్పేట్ నుంచి రసూల్‌పల్లె వరకు వెళ్లే ప్రధాన రహ దారి 2018లో తవ్వి వదిలేయడంతో ప్రమాదకరంగా మారిందని, కంకర రాళ్లు వాహనదారులనుప్రమాదాల్లోకి నెట్టి పెడుతున్నాయని వివరించారు. వర్షాకాలంలో ప్రమాదాలు పెరిగిపోతున్నాయని, ఈ మార్గంలో 7 గ్రామాల ప్రజలు ప్రయాణిస్తున్నారని, రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దేవర్నేని సంజీవరావు, గిరినేటి జన్నార్ధన్, డివి దీక్షితులు, వంజిరీ వెంకటేష్, దారవేణి రవికుమార్, రాచర్ల మహేందర్, దుర్గం మల్లేష్, కర్రె రాజన్న, ఏనుగందుల రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సి వర్గీకరణలో మాలలకు అన్యాయం

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** నిర్మల్ జిల్లాలో,మాల మహానాడు జిల్లా కమిటీ కన్వీనర్ బత్తుల రంజిత్ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా భారీ నిరసన కార్యక్రమం జరిగింది.జిల్లా కలెక్టరేట్ సూపరింటెండెంట్ మోతిరామ్‌కి వినతిపత్రం సమర్పించి,ఎస్సీ వర్గీకరణలో మాలలకు అన్యాయం జరుగుతోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.ముఖ్యంగా శాస్త్రీయబద్ధంగా లేని ఈ వర్గీకరణ వల్ల రోస్టర్ పాయింట్ 22 కేటాయింపుతో మాలలు నష్టపోతున్నారని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా బత్తుల రంజిత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై పలు డిమాండ్లను ప్రస్తావించారు.ఎస్సీ వర్గీకరణ ద్వారా చేసిన మూడు గ్రూపులలో మూడవ గ్రూప్ రోస్టర్ పాయింట్ల వలన మాలలకు తీవ్ర నష్టం జరుగుతోందని,వాటిని వెంటనే సరిచేయాలని ఆయన కోరారు.ఎస్సీ వర్గీకరణ జీవో రాక ముందు ఇచ్చిన ఉద్యోగ,అడ్మిషన్ నోటిఫికేషన్లు,సంక్షేమ పథకాలలో ఈ వర్గీకరణను అమలు చేయకూడదని డిమాండ్ చేశారు.ఎస్సీల జనాభా పెరిగిన కారణంగా రిజర్వేషన్లను 20 శాతం కి పెంచాలని,మాల సంక్షేమ భవన నిర్మాణానికి ఐదు ఎకరాల భూమి,పది కోట్ల రూపాయలు ఇవ్వాలని కోరారు.అలాగే,హైదరాబాదులో ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవనాన్ని పునరుద్ధరించాలని, టిజిఇఎపిసిఇటి, ఎన్ఈఈటి, ఓయు పీహెచ్డీ అడ్మిషన్స్‌లో ఎస్సీ వర్గీకరణను నిలిపివేసి, ఇంజనీరింగ్ సీట్లలో పాత పద్ధతి ప్రకారం సీట్ల కేటాయింపు చేయాలని డిమాండ్ చేశారు.మాల,మాల అనుబంధ కులాల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కూడా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ నాయకులు సేపూరి భూమేష్,పులి అశోక్,నిమ్మ ఆనంద్,బీరవెల్లి మాజీ సర్పంచ్ ఎల్లన్న,మురళి,గంగాధర్, అనిల్, లక్ష్మ ణ్, కిరణ్, భోజన్న, గంగాధర్, గంగన్న, రమేష్, రాజేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ బోథ్ ఎమ్మెల్యేను పరామర్శించిన పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి

**ప్రజాపక్షం/సారంగాపూర్ :** సారంగాపూర్ మండల నిర్మల్ జిల్లా మాజీ జడ్పీటీసీల ఫోరమ్ అధ్యక్షుడు పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి శనివారం బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపు రావు తమ్ముడు రాథోడ్ నర్సింగ్ నాయక్ గత శుక్రవారం రోజున మరణించరు.ఈ విషయం తెలుసుకున్న సారంగాపూర్ మండల మాజీ జడ్పీటీసీ పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపు రావునీ అదిలాబాద్ టీచర్స్ కాలనీలో తన నివాసంలో పరామర్శించి శ్రద్ధాంజలి గటించారు.పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు భోజన్న,మహేందర్,సవర్గం తాజమాజీ సర్పంచ్ మహేందర్,సాక్ పెల్లి సురేందర్ ఉన్నారు.

## ఆర్జీయూకేటీ బాసర మహిళా చీఫ్ వార్డెన్ నియామకం..

**ప్రజాపక్షం/బాసర :** ఆర్జీయూకేటీ బాసర క్యాంపస్‌లో విద్యార్థినులకు మెరుగైన పర్యవేక్షణ, భద్రత, శ్రేయస్సు కల్పించేందుకు అడిషనల్ మహిళా చీఫ్ వార్డెన్ల నియామకం జరిగింది,వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ గోవర్ధన్ ఆదేవాల మేరకు, పియుసి గర్ల్స్ విభాగానికి డాక్టర్ సూజాత, ఇంజనీరింగ్ గర్ల్స్ విభాగానికి శ్రీవిద్య లను అడిషనల్ మహిళా చీఫ్ వార్డెన్లుగా నియమిస్తూ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రొఫెసర్ మురళీధర్షన్ ఉత్తర్వులు 01–08–25 శుక్రవారం జారీ చేశారు. ఈ నియామకాల ద్వారా విద్యార్థినుల పర్యవేక్షణ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని, వార్డెన్ల సహకారంతో హాస్టళ్ల నిర్వహణలో నాణ్యతను పెంపొందించేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా బోధన్ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/బోధన్:** మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం బోధన్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా ప్రాంగణంలో కాంగ్రెస్ నాయకులు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కేక్ కట్ చేసి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బోధన్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గంగా శంకర్, నాగేశ్వర రావు, శరత్ రెడ్డి, హరికాంత్ చారి, రవి, శంకర్, వసంత్ రెడ్డి, ప్రమోద్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల అరెస్టు అప్రజాస్వామికం



**ప్రజాపక్షం/ఆర్మూర్ :** ప్రశ్నించే గొంతులను అరెస్టు చేయడం సిగ్గుచేటని, తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ పాదయాత్ర ఎందుకు చేస్తున్నారు, కళ్యాణలక్ష్మి పథకం కింద తులం బంగారం అడగడం తప్పు? యువ వికాసం విద్యార్థులకు రూ. 5 లక్షల విద్యా భరోసా కార్డు ప్రతీ తెలంగాణ మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్ గురించి, మీరు చెప్పింది అడగడం తప్పు? చేయూత రూ. 4 వేలు నెల వారి పెన్షన్, రూ. 10 లక్షల రాజీవ్ ఆరోగ్య శ్రీ బీమా అడగడం తప్పు? ఇలాంటి 420 దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన మీకు ప్రజా క్షేత్రంలో ప్రజలు తప్పకుండా గుణపాఠం చెబుతారు. స్థానిక ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారు. అరెస్టయినా భయపడేది లేదని వారు తేల్చి చెప్పారు. బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పూజ నరేందర్, పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ నర్మే నవీన్, మాజీ సర్వసమాజ్ అధ్యక్షులు గుండేటి మహేశ్ రెడ్డి, ఎస్సి సెల్ పట్టణ అధ్యక్షులు జన్నేపల్లి రంజిత్, సీనియర్ నాయకులు నచ్చు చిన్నారెడ్డి అరెస్టయిన వారిలో ఉన్నారు.

## విద్యార్థులకు వ్యవసాయ రంగంపై అవగాహన



**ప్రజాపక్షం/ఆర్మూర్ :** మండలంలోని చేపూర్ గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురకంటి చిన్నారెడ్డి వ్యవసాయ పొలంలో విద్యార్తులకు చదువుతోపాటు వ్యవసాయ రంగంపై అవగాహన అవసరమని ప్రధానోపాధ్యాయురాలు వంగళ సరిత అన్నారు. స్థానిక ఆల్ఫోర్స్ స్కూల్ విద్యార్తులకు ప్రతినెల ఒక వినూత్న కార్యక్రమంలో భాగంగా శనివారం విద్యార్తులకు పంటల గురించి రైతు ఔన్నత్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఎస్.కె. చిన్నారెడ్డి మాట్లాడుతూ పంటలు ఎలా పండుతున్నాయి. వాటిని రైతులు ఏవిధంగా కష్టపడి పండిస్తున్నారు. ఆహారం ఎలా వస్తుంది, అనే దానిపై క్షేత్రస్థాయిలో విద్యార్తులకు వివరించినట్టు ఆయన తెలిపారు. కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఇందూరు సాయన్న, గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్, బిసి సెల్ మండల అధ్యక్షుడు కటికె శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటి అధ్యక్షుడు బద్దం రాజు, ఉపాధ్యాయురాలు శివాని, ప్రీతి, జబిన్ పిఈటి డాన్ శ్రీను, సృజన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగుకు అనుకూలమైన నేలలు



**ప్రజాపక్షం/మోర్తాడ్:** ఆయిల్ ఫామ్ పంట సాగుకు మోర్తాడ్ మండలంలో చాలా అనుకూలమైన నేలలు ఉన్నాయని ఉద్యానశాఖ అధికారి రాజా గౌడ్ అన్నారు. శనివారం నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో మండల వ్యవసాయ శాఖ అధికారులు ఆయిల్ ఫామ్ పంటపైన రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజాగౌడ్ మాట్లాడుతూ.. ఈ పంట కొనుగోలుకు దళారి వ్యవస్థ లేదని, ఈ పంటను కోసిన 24గంటల లోపు పంట అమ్మడం పూర్తి అవుతుందన్నారు. గాలివాన, గాలి దుమారం ఏవీ ఈ పంటను ఏమీ చేయలేవని, ఏ పంటకి లేని ప్రత్యేకత ఈ పంటకు ఉందన్నారు. ఈ పంటకి ఒక చట్టం చేయబడిందని, అమ్మకం కొనుగోలు అంతా చట్ట పరిధి ప్రకారం జరుగుతుందన్నారు. ఆయిల్ పామ్ పంట దిగుబడి 4వ సంవత్సరం నుంచి మొదలై 35నుంచి 40ఏళ్ల వరకు ప్రతి 15రోజులకీ ఒకసారి దిగుబడి ఇస్తుందని తెలిపారు. మొదటి మూడు సంవత్సరాలు అంతర పంటలు వేసుకొని ఆదాయం పొందవచ్చని, మొదటి 4సంవత్సరాల వరకు ఒక ఎకరానికి రూ.4200 చొప్పున రూ. 16800 ప్రభుత్వం పెట్టుబడి సహాయం రూపంలో ఇస్తుందన్నారు. ఈ పంటను ఉపాధి హామీ పథకంలో భాగంగా మొక్కలు నాటుకోవచ్చని తెలిపారు. రైతులు కట్టిన డిడి రూపాయాలు, గుంత తీసి మొక్క నాటడం, మొక్క రవాణా ఖర్చుతో పాటు గా మూడు సంవత్సరాల వరకు ఎరువుల ఖర్చు, మెయింటెనెన్స్ కూడా ప్రభుత్వమే ఇస్తుందన్నారు. ఆయిల్ ఫామ్ మొక్కలను 90శాతం ప్రభుత్వ రాయితీతో కేవలం 20రూపాయలకి ఒక మొక్క చొప్పున ఎకరానికి 50మొక్కలు వెయ్యి రూపాయలకి సరఫరా చేస్తున్నామని తెలిపారు. ఈ పంటకు బిందు సేద్య పరికరాలు 80100శాతం వరకు సబ్సిడీ ద్వారా అందిస్తున్నామని చెప్పారు. కూలీల అవసరం అంతగా ఉండదని, మోర్తాడ్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశామని రాజాగౌడ్ తెలిపారు. ఆసక్తి ఉన్న రైతులు మీ దగ్గరలోని ఎఈఓ, ఎపిఓ లను సంప్రదించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మోర్తాడ్ మండల వ్యవసాయ శాఖ అధికారి హరీష్ కుమార్, ఉద్యాన శాఖ అధికారి రాజా గౌడ్, వ్యవసాయ విస్తీర్ణ అధికారి శ్రీలత, రెనిక్యూ కంపెనీ మేనేజర్ సాయి కిరణ్, క్లస్టర్ ఆఫీసర్ ప్రేమ్ సింగ్, రైతులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపనకు ఆహ్వానం

**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ రూరల్ :** కాగజ్‌నగర్ మండలంలోని చారిగాంలో శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో సోమవారం ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి రావాలని కోరుతూ శనివారం బిఆర్ఎస్ సిర్పూర్ నియోజకవర్గ కన్వీనర్ లెండుగురె శ్యామ్‌రావుకు ఆలయ కమిటి సభ్యులు ఆహ్వానం పత్రం అందజేశారు. అత్యంత వైభవంగా జరిగే ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరు కావాలని వారు కోరారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకుని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కమిటి సభ్యులు కోరారు.

## రాజుర లో తల్లిపాల వారోత్సవాలు..



**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని పలు గ్రామాలతో పాటు రాజు రలో తల్లిపాల వారోత్సవాలు అంగన్వాడి సిబ్బంది,ఏఎన్ఎం గోదావరి ఆశా వర్కర్లు ఉమెన్ రైట్స్ కన్వీనర్ సరస్వతి తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడి సిబ్బంది మాట్లాడుతూ పిల్లలు పెరిగి ఆరోగ్య వంతులుగా అభివృద్ధి చెందడానికి తల్లిపాలు సరైనవని ప్రపంచ ఆరోగ్య సంస్థ కేంద్ర ఆరోగ్య కుటుంట సంక్షేమ శాఖ లు తెలుపుతున్నాయి.శిశువుకు తల్లిపాలు మించిన ఆరోగ్యం లేదు అని తెలియజేశారు.తమ పిల్లలకు డబ్బాపాలు ఇవ్వకూడదని తల్లిపాలతోనే పౌష్టికంగా ఉంటారని మరిన్ని సూచనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది శిరీష పద్మజ వాణి ఆశా వర్కర్లు శ్రీలత సవిత మమత గ్రామస్తులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ప్రతిమను ఇచ్చిన కాంగ్రెస్ నాయకుడు



**ప్రజాపక్షం/బోధన్:** మాజీ మంత్రి బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి జన్మదినం సందర్భంగా బోధన్ పట్టణం శక్కర్‌నగర్ కాంగ్రెస్ నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డి హైదరాబాద్ నగరంలోని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి నివాసంలో శనివారం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి పుష్ప గుచ్చం, వెంకటేశ్వర స్వామి ప్రతిమను అందచేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి ఆకాంక్షించారు.

## బోధన్ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం /నందిపేట్** :నందిపేట్ మండల కేంద్రంలో శనివారం బోదన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ నాయకులు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు పంచి పెట్టారు.

## బిఆర్ఎస్ నాయకుల అరెస్టు

**ప్రజాపక్షం / నందిపేట్** : నందిపేట్ మండల కేంద్రంలో శనివారం భారత రాష్ట్ర సమితి నాయకులను పోలీసులు అరెస్టు చేయడం పట్ల నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని దుయ్యబట్టారు. నిరసన తెలుపుతు ధర్నా చేశారు.

## నాయకుల ముందస్తు అరెస్ట్

**ప్రజాపక్షం/మాక్లూర్** : ఆర్మూర్ డివిజన్‌లో తెలంగాణ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ పాదయాత్ర నేపథ్యంలో ప్రజా వ్యతిరేకతకు భయపడి ఇచ్చిన హామీలను నెరవేర్చక పోవటంతో నిజాలని కప్పి పుచ్చుకోవడానికి బీఆర్ఎస్ ఆలూర్ మండల, ఆర్మూర్ పట్టణ ముఖ్య నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసినట్లు తెలిపారు. శనివారం ఉదయం 4 గంటలకు అదుపులోకి తీసుకుని మాక్లూర్ పోలీస్‌స్టేషన్‌కు తరించామన్నారు.

## తెలంగాణ ఆదర్శ పాఠశాలలో అలరించిన ఫ్రెషర్స్‌డే వేడుకలు

**ప్రజాపక్షం/నిజామాబాద్**:తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఫ్రెషర్స్‌డే వేడుకలు అలరించాయని ప్రిన్సిపాల్ సుధారాణి తెలిపారు. జిల్లాలోని జక్రాన్‌పల్లిలో ఇంటర్మీడియట్ 2వ సంవత్సరం విద్యార్థులు మొదటి సంవత్సరం విద్యార్థులకు ప్రెషర్స్ పార్టీ ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు నృత్యాలు చేశారని, ఈ నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయన్నారు. సీనియర్ విద్యార్థులు, జూనియర్ విద్యార్థులకు చదువులో ఏవిదంగా ముందుకెళ్లాలని వారి అనుభవాలను పంచుకున్నారని, జూనియర్స్‌కు చదువులో ఎలాంటి సహాయ సహకారాలు అందించడంలో ముందుంటామని విద్యార్థులు ధైర్యం ఇవ్వటం జరిగిందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుధారాణి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## జిజి కళాశాలను సందర్శించిన టిజిసిటిఎ రాష్ట్ర కార్యదర్శి

**ప్రజాపక్షం/నిజామాబాద్**:గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలను శనివారం తెలంగాణ కాలేజీ టీచర్స్ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ బ్రిజేష్ జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కళాశాలలు అధ్యాపకుల క్షేత్రస్థాయి సమస్యలను తెలుసుకున్నారు. రాష్ట్ర అధ్యాపకుల సమస్యలకు అధికారుల నుంచి ప్రభుత్వం నుంచి జరుగుతున్న కృషిని తెలియజేశారు. బదిలీలు, కెరీర్ అడ్వాన్స్ స్కీమ్ వంటి తదితర అంశాలపై విశేషమైన కృషి చేసిన కార్యదర్శి డాక్టర్ బ్రిజేష్‌ను అధ్యాపకులు, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామ్మోహన్‌రెడ్డి గొప్పగా సన్మానం చేశారు. కార్యక్రమంలో డాక్టర్ దండు స్వామి, డాక్టర్ ముత్తెన్న, డాక్టర్ రాజేష్, డాక్టర్ చంద్రశేఖర్, ఎన్‌సిసి అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ రామస్వామి, ఏఓ రాంకిషన్, ఉదయ్‌భాస్కర్ అధ్యాపక ఉద్యోగులు పాల్గొన్నారు.

# అభ్యర్థులకు శాపంగా మారిన నియామకాలు

**ప్రజాపక్షం/నిర్మల్** :నిర్మల్ జిల్లాలో విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం నిరుద్యోగ అభ్యర్థులకు తీవ్ర నిరాశను మిగిల్చింది.దాదాపు నెల రోజుల క్రితం,సర్వశిక్షా అభియాన్ కింద భర్తీ చేయాల్సిన ఖాళీలకు 1:3 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేసి,పోజనల అసెస్మెంట్,మెరిట్ పద్ధతులను పరిశీలించారు.అప్పటి నుంచి అభ్యర్థులు తమ నియామక పత్రాల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు.అయితే,అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ ప్రక్రియ జాప్యమైందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.2023 లో సర్వశిక్షా అభియాన్ పరీక్ష రాసిన అభ్యర్థులు,ఆ పరీక్షలో మిగిలిపోయిన లేదా ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని గత రెండేళ్లుగా ఎదురు చూస్తున్నారు.2025 మే 1న ఈ పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించినప్పటికి,ఇప్పటికీ నిర్మల్ జిల్లాలో ఈ ప్రక్రియ పూర్తి కలేదు.రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లో ఇప్పటికే నియామకాలు పూర్తయ్యాయి.ఈ జాప్యానికి కారణం జిల్లా అధికారుల నిర్లక్ష్యమేనని అభ్యర్థులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు.గత రెండు నెలలుగా అభ్యర్థులు గ్రీవెన్స్ పిటిషన్లు సమర్పిస్తున్నా,వారి సమస్య పరిష్కారం కావడం లేదు.అధికారులు ఈ జాప్యానికి కలెక్టర్ అందుబాటులో లేకపోవడమే కారణమని చెబుతున్నారు.అధికారులు తక్షణమే స్పందిం చి,పోస్టులను భర్తీ చేసి అభ్యర్థులకు న్యాయం చేయాలని వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా అభ్యర్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# కోతుల బెడదపై ఆమ్ ఆద్మీ పార్టీ ఫిర్యాదు



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్** :నిర్మల్ పట్టణంలో కోతుల బెడద తీవ్ర సమస్యగా మారిందని,దీనిపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆఫ్)నిర్మల్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ హైదర్ ఆందోళన వ్యక్తం చేశారు.ఈ విషయమై ఆయన తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతున్నా మున్సిపల్ అధికారులు,జిల్లా కలెక్టర్,జిల్లా అటవీ శాఖలు పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు.కోతుల బెడద వల్ల చిన్న పిల్లలు,వృద్ధులు బయటకు వెళ్లాలంటే భయపడుతున్నారని సయ్యద్ హైదర్ పేర్కొన్నారు.గతంతో ఈ సమస్య గురించి అధికారులకు వ్యక్తిగతంగా చెప్పినా ,వారు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.పట్టణానికి సమీపంలో చించోలి(బి)లో కోతుల పునరావాస కేంద్రం ఉన్నప్పటికీ,అధికారులు దానిని ఉపయోగించుకోవడం లేదని విమర్శించారు.అధికారుల నిర్లక్ష్యం కారణంగానే మే 12,2025 ను ఒక వ్యక్తి కోతుల దాడిలో తీవ్రంగా గాయపడ్డారని ఆయన గుర్తు చేశారు.ఇది ప్రజల భద్రతకు ఉన్న ముప్పును సూచిస్తుందని,ఇది పౌరుల ప్రాథమిక హక్కుల ఉల్లంఘన అని ఆ యన పేర్కొన్నారు.ఈ సమస్యపై మానవ హక్కుల కమిష న్ తక్షణమే జోక్యం చేసుకుని,అధికారుల నిర్లక్ష్యంపై చ ర్యలు తీసుకోవాలని కోతుల బెడదను నివారించడానికి పటిష్టమైన చర్యలు చేపట్టాలని సయ్యద్ హైదర్ విజ్ఞప్తి చే శారు.ప్రజల ప్రాణాలకు భద్రత కల్పించడం ప్రభుత్వ క నీస బాధ్యత అని ఆయన నొక్కి చెప్పారు.ఈ కార్యక్రమ ంలో మానవ హక్కుల సంఘం తెలంగాణ స్టేట్ చైర్మన్ ఎంఎ సలీం,నిర్మల్ జిల్లా చైర్మన్,సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు ,వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎడపల్లిలో బోధన్ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/ఎడపల్లి**:బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన రహదారిపై కాంగ్రెస్ నాయకులు భారీ కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం జాన్కంపేట్‌లోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో మండల పార్టీ అధ్యక్షుడు పులి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఎడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. పర్యావరణ పరి రక్షణలో భాగంగా గురుకుల పాఠశాలలో మొక్కలు కూడా నాటారు. మంగళ్‌పహాడ్ ఎక్స్ రోడ్డు వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకల్లో మండలంలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పట్ల తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పులి శ్రీనివాస్, నారాయణ చౌదరి, పోల మల్కారెడ్డి, రజిత యాదవ్, హనుమంత్ రెడ్డి, అనిల్ రెడ్డి, లింగం, తదితరులు పాల్గొన్నారు.

**పోచారంలో ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు**

మాజీమంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఎడపల్లి మండల కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు పోచారం గ్రామంలో బోధన్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నీరడి సాయిలు, చిట్టిబాబు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నీరడి రవికుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ ను కట్ చేసి, ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జడ్పీ హై స్కూల్‌లో విద్యార్థులకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

**ప్రజాపక్షం/తానూర్** :ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు నారాయణ రావు పటేల్ అన్నారు.శ్రావణమాసం శనివారం రోజున మండలంలోని బోరెగాం గ్రామంలో ప్రసిద్ధి గాంచిన బాలజీ గుట్ట మందిరన్ని ఆయన దర్శించుకున్నారు.బాలాజీ గుట్ట ఆలయ కమిటీ అధ్యక్షుడు చంద్రకాంత్ యాదవ్,నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు నారాయణరావు పటేల్ పాల్గొన్నారు.ఆలయ కమిటీ వారు వారికి సాదరంగా ఆహ్వానం పలికారు.ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ప్రజలు దత్తాత్రేయ,బాలజీ స్వామి వారి ఆశీస్సులతో సకాలంలో వర్షాలు కురిసి సమృద్ధిగా పంటలు పండాలని ప్రజలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ చంద్రే,వివిధ గ్రామాల మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు,నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్ గోండ్ సేవా సమితి మండల కమిటీ ఎన్నిక..

**ప్రజాపక్షం/నేరడిగొండ** :నేరడిగొండ మండల కేంద్రంలో రాజ్ గోండ్ సేవా సమితి నూతన మండల కమిటీని జిల్లా అధ్యక్షుడు పంద్రం శంకర్ ఆధ్యర్యంలో శనివారం ఎన్నుకోవడం జరిగింది గౌరవ అధ్యక్షులుగా ఆత్రం సోనేరావు,అధ్యక్షులుగా ఆత్రం నగేష్,ప్రధాన కార్యదర్శి జూగ్నక్ ప్రకాష్,లను సర్మేడిలను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో లఖంపూర్ రాయి సెంటర్ సర్మేడి ఆత్రం గంగారాం,ఆయా గ్రామాల ఆదివాసి ప్రజలు పాల్గొన్నారు.

## ఉచిత టిబి పరీక్షలు

**ప్రజాపక్షం/ధర్పల్లి** :టిబి రహిత తెలంగాణగా మార్చాలని జిల్లా వైద్యారోగ్యశాఖ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో 100 రోజుల ఉచిత టిబి క్యాంపులో భాగంగా శనివారం మండల కేంద్రంలో ధర్పల్లి సెక్టార్ పరిధిలో టిబి క్యాంప్ నిర్వహించినట్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అరవింద్ తెలిపారు. టిబి క్యాంపు సందర్భంగా ధర్పల్లి మండలంలోని దమ్మన్నపేట్ గ్రామంలో 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ఉచిత టిబి పరీక్షలు నిర్వహించామన్నారు. ఈ రోజు క్యాంపుకు 256 మందికి హాజరై వైద్య పరీక్షలు నిర్వహించగా 21 మందికి ఎక్స్‌రే, 47 మందికి రక్తపరీక్షలు సిబినాట్ కోసం జిల్లా టిబి కేంద్రానికి పంపామని పరీక్షలలో ఏదైనా సమస్య ఉంటే వారికి ఉచితంగా మందులు, సలహాలు అందించామన్నారు. హెచ్ఐవి, మలేరియా, డెంగ్యూ, మధుమేహం, సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. కార్యక్రమంలో టిబి సూపర్‌వైజర్ మాలవత్ పద్మ, హెల్త్ సూపర్‌వైజర్ భూలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పిలు భార్గవి, సుప్రజ, కల్పన, సాయికిరణ ఎఎన్ఎంలు ,ఆశావర్కర్ల నిరీక్షణ,పాల్గొన్నారు.

## పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తాగించాలి



**ప్రజాపక్షం/నిజాంసాగర్**:పుట్టిన బిడ్డకు నిర్ణీత సమయం లోపు ముర్రుపాలు తాగించాలని అప్పుడే బిడ్డకు రోగ నిరోదకశక్తి అధి కంగా వస్తుందని సిడిపిఒసౌభాగ్య అన్నారు. తల్లిపాల వారోత్సవ కార్యక్రమంలో భాగంగా మహ్మద్‌నగర్ మండలం తెల్గాపూర్, షేర్‌ఖాన్‌పల్లి, సింగితం గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలలో తల్లి పాల వారోత్సవాలనుసిడిపిఒఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందు లో భాగంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు సమయ పాలన పాటించి మెనూ ప్రకారం ఆహారం సక్రమంగా తీసుకోవా లన్నారు. అంగన్‌వాడీ ద్వారా అన్ని వసతులు కల్పిస్తున్నారా అని తెలుసుకున్నారు. సరైన పోషకాహారం తీసుకున్నప్పుడే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రాజేశ్వరి, అంగన్‌వాడీ కార్యకర్తలు స్వప్న, కిష్టమ్మ, గంగమణి, సాయవ్వ, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## వర్షాలు కురవాలని బతుకమ్మ ఆడిన మహిళలు



**ప్రజాపక్షం/నిజాంసాగర్**:వచ్చినట్లే వచ్చి ముఖం ఛాటేసిన వరుణుడు తిరిగి రావాలని, తమ పంటపొలాలు ఎండిపో తున్నాయని పేర్కొంటూ నిజాంసాగర్ మండలంలోని మంగుళూరు గ్రామంలో మహిళలు శనివారం బతుకమ్మ ఆడారు. వరుణుడికి ప్రత్యే క పూజలు చేసి గ్రామంలోని ప్రధాన కూడలిలో నీటి బిందెలను మధ్యలో ఉంచి మహిళలు బతుకమ్మ ఆడారు. వర్షాలు కురిస్తే తమ పంటలు పండుతాయని వారు ఆశాభావం వ్యక్తపరిచారు.

## ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**ప్రజాపక్షం/నిజాంసాగర్**:వర్షాలు కురిపించాలని కోరుతూ నిజాంసాగర్ మండలం మంగుళూరు గ్రామస్థులు శనివారం తమ గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు, స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. అక్కడ నుండి ద్విచక్ర వాహనాలతో ర్యాలీగా బయలుదేరి వెళ్ళి మంగుళూరు గ్రామం పక్కన ఉన్నటువంటి 21 గ్రామాలలో గల ఆంజనేయస్వామి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి వర్షాలు కురిపించాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లేలా దీవించాలని వారు ఆంజనే యస్వామిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, భక్తులు, యువకులు పాల్గొన్నారు.


# ప్రతి విద్యార్థి పుస్తకాలను ఆసక్తిగా చదవాలి



**ప్రజాపక్షం/ జనగామ :** ప్రతి విద్యార్థి పుస్తకాలను ఆసక్తిగా చదవాలని, వారిని ఆ దిశగా గురువులు ప్రోత్సహించాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ ఆశాభావం వ్యక్తం చేశారు. తన జన్మదినం సందర్భంగా శనివారం జిల్లాలో 'పుస్తకాంజలి' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పుస్తకాంజలి పేరుతో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, గ్రంథాలయాలను పుస్తకాలతో నింపి పరిసరాలను కళకళలాడే దిశగా అడుగులు వేశారు. ఇందులో బాగంగా జనగామ మండలం యశ్వంతాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు పుస్తకాలను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిన రోజులు, వివాహాలు, పదోన్నతులు వంటి శుభ సందర్భంగా పాఠశాలలకు, అక్కడి పిల్లల అభ్యున్నతికి అంకితం చేస్తూ పుస్థకాలు దాసం చేయాలన్నారు. కొన్ని సందర్భాల్లో పాఠశాల లైబ్రరేఈ కోసం ఖర్చు చేసి పుస్తకాలు కొనుగోలు చేయాల్సిన అవసరం ఉండకపోవచ్చునని, ఎందుకంటే చాలా మంది ఇంట్లో ఇప్పటికే చదివి ఓ మూలన ఉంచిన పుస్తకాలను ఉంటాయన్నారు. వాటిని మళ్లీ చదివే అవకాశం లేకపోతే అలాంటి పుస్తకాలను పాఠశాల లైబ్రరీకి ఇవ్వగలిగితే అవి చిన్నారుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. లైబ్రరీలు.. పిల్లలకు బోరుగా కాకుండా ఆసక్తి రేకెత్తించే స్థలాలుగా మార్చాలన్రాను. ఈ దిశగా అక్కడ రంగుల చిత్రాలతో నిండిన కథల పుస్తకాలు, ఇంగ్లీష్, శబ్ధ సంపద, పిట్స్, నైతిక విలువలతో కూడిన నీతి కథలు, కామిన్స్, పదకోశాలు, డిక్షనరీలు, శాస్త్రీయ భావాలతో మూఢనమ్మకాలను తొలగించే విజ్ఞాన శాస్త్ర పుస్తకాలు ఉంటే పి ల్లలు మరింత ఆసక్తితో చదవలగలన్నారు. ఇలాంటి లైబ్రరీలు, విద్యార్థుల్లో పఠనాభిరుచి పెంపొందించే ప్రక్రియకు మెరుగైన ఆరంభం అవుతాయని, పుస్తకం ఒక్కటి చదవినా మార్పు మొదలవుతుందన్నారు. ఏఎంఓ శ్రీనివాస్, డిసిడిఓ గౌసియాబేగం, పాఠశాల ప్రధానోపాద్యాయులుదివాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

**ఫర్టిలైజర్ షాపు తనిఖీ :** జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ శనివారం జనగామ పట్టణంలోని సుదర్శన్ ఫర్టిలైజర్ షాపును తనిఖీ చేశారు. స్టాక్ వివరాలు, ఇప్పటి వరకు జరిగిన అమ్మకం వివరాలను పరిశీలించారు. యూరియా విషయంలో రైతులకు ఇబ్బంది కలిగించొద్దని, జిల్లాలో సరిపడా యూనియా నిల్వలు ఉన్నాయన్నారు. రైతులు హైరా చెందకుండా యూరియాను పొందాలన్నారు.

## లర్నింగ్ మెరుగుదల అవగాహన సదస్సు




**ప్రజాపక్షం /మరిపెడ:** మరిపెడ ఉన్నత పాఠశాలలో మరిపెడ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు ఆధ్వర్యంలో ఆంగ్ల పాఠశాల సముదాయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం లో భాగంగా నిర్వహించిన బేస్ లైన్ టెస్ట్ పై రివ్యూ నిర్వహించారు. ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థులందరికీ ఆంగ్లంలో మాట్లాడడం, చదవడం, రాయడంలో (ఐఎఫ్ పి) ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ ద్వారా ఉన్నతమైన శిక్షణ ఇవ్వాలని కోరారు. తదుపరి కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ బయగాని రామ్మోహన్ ఉపాధ్యాయులందరికీ లర్నింగ్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా ఆంగ్ల విషయాలను విద్యార్థులకు ఎలా బోధించాలో, లర్నింగ్ అవుట్ కమ్స్ ఏ విధంగా సాధించాలో ప్రతి ఉపాధ్యాయుడి చేత ఇంటర్ ఆక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ ఉపయోగింపజేసి అర్థం చేయించారు. ఈ కార్యక్రమంలో నరసింహుల పేట,చిన్న గూడూరు, మరిపెడ మండలంలోనిఆంగ్ల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు అక్షిత్, గణేష్ ఎంపిక



**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాల విద్యార్థులు మాడిగ అక్షిత్, పందుల గణేష్ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్, సీనియర్ అథ్లెటిక్స్ చాంపియన్షిప్ కు ఎంపికైనట్లు పాఠశాల పిడి పూర్ణిమ తెలిపారు. శనివారం పాఠశాలలో విద్యార్థులను ప్రధానోపాద్యాయురాలు సరిత,ఉపాద్యాయులు అభినందించారు. ప్రధానోపాద్యాయురాలు సరిత మాట్లాడుతూ జడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాల నుండి విద్యార్థులు జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రథిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికవ్వడం పట్ల విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి రాష్ట్రస్థాయిలో పాఠశాలకు పేరు తేవాలని ఆకాంక్షించారు. ఉపాద్యాయులు విద్యార్థిణీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు పెంచాలి

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య




**ప్రజాపక్షం/ మరిపెడ:** పెరిగిన ధరలకు అనుగుణంగా వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాల జీవో సవరించి రోజు కూలి రూ 800 ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న డిమాండ్ చేశారు. శనివారం మరిపెడ మండల కేంద్రంలో వ్యవసాయ కార్మికుల సమావేశం నిర్వహించారు.అనంతరం వీరయ్య మాట్లాడుతూ 1948 కనిస వేతనాల చట్టపకారం రెండు సంవత్సరాల ఒక సారి పెరిగిన ధరలు సామాజిక ఆర్థిక పరిస్థితులు ఆధారంగా కనీస వేతనాలు జీవో సవరించి అమలు చేయాలి కానీ గత 11 సంవత్సరాల కాలంలో కనీస వేతన జీవో సవరించే అమలు చేయలేదన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఎమ్మెల్యే, ఎంపీ వంటి ప్రజా ప్రతినిధులు ఉద్యోగుల జీతాలు పెంచడం జరుగుతుంది కానీ వ్యవసాయ కార్మికుని యొక్క వేతనాలు పెరగవని ఆయన విమర్శించారు. నోరులేని శ్రమజీవుల గురించి పాలకులు పట్టించుకోరు విద్య వైద్యం ఖర్చులు భరించలేని భారంగా మారాయి స్కూల్ ఫీజులు పుస్తకాల ధరలు రవాణా చార్జీలు ఆసుపత్రి ఫీజులు మందుల ధరలు నిత్యవసర సరుకులు ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికులు పెంద్ర నాగమ్మ ఓడపల్లి వెంకటలక్ష్మి ఓడపల్లి సమ్మక్క పెన్డా వెంకటమ్మ గుమ్మిడిల్లి వెంకటమ్మ

## బిసి రిజర్వేషన్ కోసం 72 గంటల నిరాహార దీక్ష



**ప్రజాపక్షం /జనగామ:** బిసి రిజర్వేషన్ల సాధన కోసం తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 4 నుండి 7వ తేదీ వరకు కల్వకుంట కవిత ఆధ్వర్యంలో జరిగే 72 గంటల నిరాహార దీక్షను జయప్రదం చేయాలని యునైటెడ్ ఫెడరేషన్ కోకన్వీనర్ గౌరిగే నరసింహ, సదానందం, తెలంగాణ జాగృతి జనగామ జిల్లా అధ్యక్షులు పసునూరి మురళీ అన్నారు. శనివారం జనగామలో వారు మాట్లాడుతూ బిసిలకు 42శాతం రిజర్వేషన్లు దక్కాల్సిన అవసరం ఉందనానరు. బిసిలకు అన్ని రంగాల్లో న్యాయం జరిగితేనే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. కల్వకుంట కవిత 42 శాతం రిజర్వేషన్ల శాతం సాధన కోసం పోరాటం చేస్తున్నారన్నిరు. మూడు రోజుల పాటు జరిగే నిరాహార దీక్షలో బిసి అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. ఈ సమావేశంలో వాంకుడోతు అనిత, అనంతుల అంజనేయులు, చిదురాల రాజు, కావేరి వినయ్, రాజేందర్, కిషన్‌గౌడ్, కల్వకుంట్ల శ్రీనివాస్‌గౌడ్, మన్యం సత్యం, ఎండి అతిక్ పాషా పాల్గొన్నారు.

## కూరగాయల వ్యాపారులకు శాశ్వత పరిష్కారం చూపాలి

భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్

**ప్రజాపక్షం/ నర్సంపేట :** వీధి పండ్ల కూరగాయల వ్యాపారులకు శాశ్వత పరిష్కారం చూపాలని భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ అన్నారు. బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారులకు మెమోరండం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా రోడ్డుపైన వీధి వ్యాపారం చేస్తున్న పండ్ల ,కూరగాయల దుకాణాలకు శాశ్వతమైన పరిష్కారం చూపించాలని, ఆ షాపులను కోర్టు ప్రహరీ గోడను ఒక పది ఫీట్లు సెట్ బ్యాక్ జరిపి ఇవ్వడము లేదా నిరుపయోగంగా ఉన్న అగ్రికల్చర్ గోదాముల దగ్గరికి మార్చడమా, ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముందు ఉన్న పహరి గోడను సెట్ బ్యాక్ చేసి ఇవ్వడమా, బస్టాండ్ ఆవరణలో నిరుపయోగంగా స్థలాన్ని పండ్ల షాపుల వారికి కేటాయించి వారి జీవన ఆధారం కోల్పోకుండా శాశ్వత పరిష్కారం చూపవలసిందిగా, కూరగాయల వ్యాపారానికి సంబంధించిన వీధి వ్యాపారుల అందర్నీ కూడా ఒక దగ్గరికి తీసుకువచ్చి అంగడిలో ఏర్పాటు చేసినటువంటి బిల్లింగ్ లో వారికి స్థలం కేటాయించి, వీధి వ్యాపారులను రోడ్డు మీద పడకుండా చూడాలని కోరడం జరిగిందన్నారు. బిజెపి నియోజకవర్గ నాయకులు జూలూరి మనీష్ గౌడ్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, సీనియర్ నాయకులు ఠాకూర్ శివంజన్ సింగ్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు కాసుల నాగేంద్రబాబు, ఠా కూర్ విజయ్ సింగ్, కందగట్ల నాగరాజు, కార్యదర్శి చేను నరేష్, మాస్ శివ, కోశాధికారి నిశాంత్ యువమోర్చా జిల్లా కార్యదర్శి చిలువేరు అన్వేష్, తదితరులు పాల్గొన్నారు.

## జిఓ నెంబర్ అరవై ప్రకారం వేతనాలు చెల్లించాలి

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** జిఓ నెంబర్ అరవై ప్రకారం తమకు వేతనాలు చెల్లించాలని విద్యావనరుల కేంద్రాల్లో పనిచేస్తున్న తెలంగాన రాష్ట్ర మెసెంజర్ కం అటెండర్ల ప్రధాన కార్యదర్శి భిక్షపతి శనివారం ప్రకటనలో డిమాండ్ చేసారు.చాలీచాలని జీతాలతో కాలం వెళ్లదీస్తున్నామని అవేదన వ్యక్తం చేసారు.ఎంఆర్సి,ఎంఈఓ కార్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు జిఓ నంబర్ అరవై ప్రకారం మిస్ కోఆర్డినేటర్లకు 19500,ఆఫీస్‌సబార్డినేట్ కం మెస్సెంజర్‌లకు 15600 పెంచారని దాని ప్రకారం మిస కోర్డినేటర్ కం డాటా ఎంట్రీ ఆపరేటర్లకు 19500 చెల్లిస్తున్నారు కాని మెసెంజర్లకు పెంచిన జీతాల ప్రకారం అందించడం లేదని తెలిపారు. చాలీచాలని జీతాలతో మెసెంజర్ కం అటెండర్లుగానే కాకుండా నైట్వాచ్‌మెన్లుగా అదనపు బాద్యతలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

## ఆర్యవైశ్యుల సేవా కార్యక్రమాలు భేష్



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండలంలోని వేల్పుగొండ లక్ష్మి నరసింహస్వామి సన్నిధిలో ఆర్యవైశ్యులు గత మూడు సంవత్సరాలుగా చేపడుతున్న సేవా కార్యక్రమాలు శ్లాఘనీయమని జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి గన్ను నరసింహులు పేర్కొన్నారు. పడమర కొడపై వెలిసిన శ్రీ లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకునేందుకు ప్రతి శ్రావణమాసంలో భక్తులు పెద్ద ఎత్తున వస్తుంటారు. స్వామివారిని దర్శించుకునేందకు వచ్చే భక్తుల కోసం మండల ఆర్యవైశ్యులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు. శనివారం వేయి మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. అన్నదాన కమిటీ అధ్యక్షుడు చిట్టెముల కృష్ణమూర్తి, కార్యదర్శి రాజయ్య, కోశాధికారి శ్రవణ్‌కుమార్, కార్యవర్గ సభ్యులు నాగరాజు, హరిశంకర్, దొడ్డ రమేష్, పూర్ణచందర్, సోమేశ్వర్, రాజ్‌కుమార్, రేవూరి శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు యుగేందర్, కార్యదర్శి సోమేశ్వర్, కోశాధికారి అశోక్, సుధీర్, రవి, రాజు, సుధాకర్, రాజు, దామోదర్, తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా ఇసుక అక్రమ రవాణా

**ప్రజాపక్షం/రాయపర్తి:** మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో అక్రమ ఇసుక రవాణా జోరుగా సాగుతుంది. అక్రమార్కులకు ఇసుక దందా కాసుల పంటను కురిపిస్తుంది. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలోని కొత్తపల్లి, ల్యాబర్తి గ్రామాల నుంచి ట్రాక్టర్లతో రాత్రి, పగలు తేడా లేకుండా అక్రమార్కులు ఇసుక రవాణా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఆకేరు వాగు సమీపంలోని పట్టా భూముల్లో జేసీబీలతో మట్టిని తోడి ఫిల్టర్ల సాయంతో ఇసుకగా మార్చి అక్రమ ఇసుక రావాణాకు తెరలేపారు. మండలం మీదుగా తొర్రూరు, పెద్ద వంగర మండలాలకు పదుల సంఖ్యలో ట్రాక్టర్లతో ఇసుకను తరలిస్తూ అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇంత జరుగుతున్నా అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు.

## దివ్యాంగుల సేవలో అహర్నిషలు కృషి చేస్తున్న అరికపూడి

**ప్రజాపక్షం/ నర్సంపేట :** దివ్యాంగుల సేవలో అహర్నిషలు కృషి చేస్తున్న ప్రముఖ సామాజికవేత్త అరికపూడి రఘుఅని లీడ్ గ్రంథాలయ వ్యవస్థాపకులు రవి కుమార్, శోభారాణిలు అన్నారు. 40 సంవత్సరాలుగా దివ్యాంగుల సేవలో అహర్నిషలు కృషి చేస్తున్న ప్రముఖ సామాజికవేత్త అరికపూడి రఘుని నర్సంపేటలోని లీడ్ గ్రంథాలయంలో ఘనంగా శనివారం సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరికపూడి రఘు దివ్యాంగుల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ఇటీవల వారి సేవలకు గవర్నర్ ఎక్సలెన్స్ అవార్డును కూడా స్వీకరించారన్నారు. దివ్యాంగులకు చికిత్స, ఉపకరణాల పంపిణీ, విద్య, ఉపాధికి సహకారం అందించడం, దివ్యాంగుల స్వాభిమానం కోసం అనేక అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఆయన సేవలను గుర్తించి, ఆదర్శంగా తీసుకోవాలన్నారు.